


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 167 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శుక్రవారం 07 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-

## సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ 1

: పీఎంవో సమీక్షలో వెల్లడి




- 9 కీలక అంశాల ఆధారంగా కేంద్ర హోం శాఖ మూల్యాంకనం
- తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరుకు ప్రత్యేక ప్రశంసలు
- ఫిర్యాదుల కోసం 1930 నంబర్‌కు డయల్ చేయాలని ప్రజలకు సూచన

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) 'ప్రగతి' సమీక్షలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన మూల్యాంకనంలో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాల సైబర్ సెక్యూరిటీ బ్యూరోల పనితీరును తొమ్మిది కీలక పారామితుల ఆధారంగా విశ్లేషించి ఈ .......

2

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు..

## ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

- సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం
- డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డి వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం వివరాలను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన...

» 2

## యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..




- యూపీఐ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- వాయిస్ ఓటుతో చర్చ లేకుండానే బిల్లు పాస్
- యూపీఐపై ఛార్జీలకు చట్టపరమైన మార్గం
- ఎండీఆర్ మినహాయింపు నిబంధన తొలగింపు
- పెద్ద వ్యాపారులకే ఛార్జీలు వర్తించే అవకాశం
- సాధారణ వినియోగదారులకు ప్రభావం ఉండదని సంకేతాలు

2

## రిజర్వేషన్లపై భగవత్ కీలక వ్యాఖ్యలు..

- లబ్ధి పొందిన వారికి ప్రత్యేక సూచన



- అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాలన్న భగవత్
- రిజర్వేషన్లను అంబేడ్కర్ దృక్పథంలో చూడాలని సూచన
- లబ్ధి పొందిన వారు కోటా వదులుకోవాలని పిలుపు
- అలాంటి ఆలోచనను ప్రోత్సహించాలని వ్యాఖ్య
- రిజర్వేషన్ల అమలు రాజకీయాలకు అతీతంగా ఉండాలని హితవు
- సామాజిక అసమానతలు తగ్గితే కోటా అవసరం తగ్గుతుందని వివరణ

2

# రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అనలేదు : హరీశ్ రావు

- తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నారన్న హరీశ్
- కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్య
- గోదావరి జలాల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపాటు

**నేటి శుభోదయ, సిద్దిపేట :** సిద్దిపేటలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట ప్రాంతంతో జయశంకర్ కు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్న ఆయన... కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ కల సాకారమైందని వ్యాఖ్యానించారు. నాడు ఉద్యమంలో ఏనాడూ పాల్గొనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని... రేవంత్ ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అని అనలేదని విమర్శించారు. గోదావరి నదీ జలాల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 380 టీఎంసీల నీటిని హక్కుగా



సాధిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఒక్క ప్రాజెక్టుకూ అనుమతి తీసుకురాకపోగా సాధించుకున్న అనుమతులను కూడా రద్దు చేసేలా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (GRMB) అజెండా రూపొందుతోందని మండిపడ్డారు....

2

## ఆరేళ్ల బాలుడి వినతిపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



- బస్సు సౌకర్యం కోసం మంత్రిని కోరిన ఆరేళ్ల బాలుడు
- ఖమ్మం జిల్లాలో ప్రజా దర్బార్ సందర్భంగా ఈ ఘటన
- వారంలో బస్సు నడపాలని అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

**నేటి శుభోదయ, ఖమ్మం :** తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఒక ఆరేళ్ల బాలుడు సమర్పించిన వినతిపత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ అంశంపై తక్షణమే స్పందించిన తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వారం రోజుల్లోగా బస్సు సౌకర్యం కల్పిస్తామని ఆ చిన్నారికి హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఖమ్మం జిల్లా కల్లూరులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో ఈ ఆసక్తికర ఉదంతం చోటుచేసుకుంది. ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఓ ఆరేళ్ల బాలుడు తన తండ్రితో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేశాడు. తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని, వెంటనే బస్సును ఏర్పాటు చేయాలని కోరుతూ స్వహస్తాలతో రాసిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశాడు. ఆ చిన్నారి చొరవను, ధైర్యాన్ని చూసి ముచ్చటపడిన మంత్రి తక్షణమే స్పందించారు. అక్కడే ఉన్న టీజీఎస్ఆర్టీసీ అధికారులను పిలిచి, సదరు గ్రామానికి బస్సు సర్వీసును వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అయితే, నిబంధనల ప్రకారం ముందుగా సర్వే నిర్వహించాల్సి ఉంటుందని అధికారులు వివరించగా, మంత్రి అందుకు సమ్మతించలేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారం రోజుల్లోగా బస్సు ఏర్పాటు చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ బస్సు రాకపోతే నేరుగా తనకు ఫోన్ చేయాలని ఆ బాలుడికి భరోసా ఇచ్చారు.

## అనర్హత వేటు భయం..

### మళ్లీ బీఆర్ఎస్ వైపు దానం నాగేందర్ చూపు?

- బీఆర్ఎస్ అగ్రనేతలపై ప్రశంసలు కురిపించిన ఎమ్మెల్యే దానం నాగేందర్
- అనర్హత వేటు భయంతోనే తిరిగి బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రయత్నాలని ఊహాగానాలు
- దానంను తిరిగి చేర్చుకునేది లేదని స్పష్టం చేస్తున్న బీఆర్ఎస్ వర్గాలు



**నేటి శుభోదయ, ఖైరతాబాద్ :** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మళ్లీ ఆ పార్టీ అగ్రనేతలపై ప్రశంసలు కురిపించడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. తనపై దాఖలైన అనర్హత వేటు పిటిషన్ హైకోర్టు విచారణలో ఉన్న నేపథ్యంలో, ఎదురయ్యే పరిణామాల ఆందోళనతో ఆయన తిరిగి సొంత గూటికి చేరేందుకు ప్రయత్నిస్తున్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల ఓ సోషల్ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో దానం నాగేందర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులపై ప్రశంసల వర్షం కురిపించారు. కేసీఆర్ తన నివాసం నుంచే ప్రతీ అంశాన్ని నిశితంగా పర్యవేక్షిస్తారని, కేటీఆర్....

2

## కేటీఆర్ ను కలిసిన ప్రకాష్ అంబేద్కర్

- కేటీఆర్ నివాసానికి వచ్చిన ప్రకాష్ అంబేద్కర్
- ప్రకాష్ అంబేద్కర్ ను ఘనంగా సత్కరించిన కేటీఆర్
- పలు రాజకీయ, సామాజిక అంశాలపై చర్చించిన నేతలు



2

## 'మాకు ఏమైనా జరిగితే నాన్నదే బాధ్యత'..

### ఎమ్మెల్యే కుమారుడి సంచలన వ్యాఖ్యలు



- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌పై కుమారుడు సంతోష్ గౌడ్ ఆరోపణలు
- ప్రేమ పెళ్లిని అడ్డుకుంటున్నారని వెల్లడి
- రూపారెడ్డి కుమార్తెతో నిశ్చితార్థం జరిగిందన్న సంతోష్
- 40 మందితో దాడి చేయించారని ఆరోపణ
- ఫిర్యాదు స్వీకరించలేదంటూ పోలీసులపై విమర్శ
- రాజకీయ ఒత్తిళ్లతో కేసులు పెట్టారని ఆరోపణ

2

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు..

**మొదటిపేజీ తరువాయి..** షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమోదించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) ఈ పంపిణీని పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితాలను సిద్ధం చేసి, పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా రూపకల్పన చేసిన ఈ రేషన్ కార్డులు లామినేషన్‌తో డెబిట్ కార్డు తరహాలో సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్డుల్లా కాకుండా, వీటిపై కుటుంబ సభ్యుల ఫొటోలు, పేర్లకు బదులుగా ఒక విశిష్ట సంఖ్య, బార్‌కోడ్ మాత్రమే ఉంటాయి. ఈ బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. నూతనంగా అర్హత పొందిన కుటుంబాలకు సంపూర్ణ ఆహార భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

# సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ నంబర్ 1

## : పీఎంవో సమీక్షలో వెల్లడి

**మొదటిపేజీ తరువాయి..** ర్యాంకును ఖరారు చేసింది. స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (S4C) ఏర్పాటు, ఇ-జీరో ఎఫ్ఐఆర్ అమలు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్ (GRM), బాధితులకు తిరిగి నగదు ఇప్పించేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (MRM) వినియోగం, సహ్యోగ్-సమన్వయ పోర్టళ్ల వాడకం, సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌ల పర్యవేక్షణ, సామర్థ్య పెంపుదల వంటి కార్యక్రమాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా తెలంగాణ ఈ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. దేశంలోనే తొలిసారిగా S4C కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పరిధిలోని కేంద్ర వేదికలను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB) ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రజలు ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ సూచించింది. ఫిర్యాదుల పరిష్కారం, నష్టపోయిన డబ్బును తిరిగి పొందడంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రత్యేకంగా 87126 65600 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, సైబర్ బాధితులకు వేగంగా అండగా నిలవడం వంటి నిరంతర చర్యలే తెలంగాణకు ఈ ఘనతను సాధించిపెట్టాయి.

# రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా 'జై తెలంగాణ' అనలేదు : హరీశ్ రావు

**మొదటిపేజీ తరువాయి..** దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను పునఃసమీక్షించి రద్దు చేయాలనే అంశం అజెండాలోకి రావడం దుర్మార్గమన్నారు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుతో పాటు సమ్మక్క-సారక్క ప్రాజెక్టు 47 టీఎంసీల క్లియరెన్స్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఏపీ సర్కార్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, లేని పక్షంలో ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అనర్హత వేటు భయం..

## మళ్లీ బీఆర్ఎస్ వైపు దానం నాగేందర్ చూపు?

**మొదటిపేజీ తరువాయి..** హరీశ్ రావు అత్యంత సమర్థులైన, తెలివైన నేతలని కొనియాడారు. కేసీఆర్‌పై తనకు ఇప్పటికీ అపారమైన గౌరవం ఉందని దానం నాగేందర్ స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున విజయం సాధించిన దానం నాగేందర్, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఆ పార్టీలో చేరారు. అనంతరం జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా పార్టీ మారిన ఆయనపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసినప్పటికీ, ఆ పిటిషన్ తిరస్కరణకు గురైంది. అయితే, స్పీకర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ దశలో ఉంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ తరపున లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసినందున దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటం ఖాయమని న్యాయ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఆయన బీఆర్ఎస్ అగ్ర నాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, దానం నాగేందర్‌ను తిరిగి పార్టీలోకి చేర్చుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్..

**మొదటిపేజీ తరువాయి..** డిజిటల్ చెల్లింపులకు సంబంధించి కీలక మార్పులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశానికి మార్గం సుగమం చేసే 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ (సవరణ) బిల్లు-2026'ను లోక్‌సభ గురువారం మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు పాస్ అయింది. ప్రస్తుతం యూపీఐ సహా కొన్ని డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) వసూలు చేయకుండా చట్టపరమైన నిబంధన ఉంది. తాజా సవరణతో ఆ నిబంధన తొలగనుంది. దీంతో భవిష్యత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లావాదేవీలపై సేవా రుసుములు అమల్లో ఉండగా, యూపీఐకి మాత్రం మినహాయింపు ఉంది. కొత్త బిల్లుతో ఆ పరిస్థితి మారనుంది. అయితే ఈ ఛార్జీలు సాధారణ వినియోగదారులపై కాదు. నిర్దిష్ట పరిమితికి మించిన యూపీఐ లావాదేవీలు చేసే పెద్ద వ్యాపారులు, వ్యాపార సంస్థలకే వర్తించే అవకాశం ఉందని సమాచారం. డిజిటల్ చెల్లింపు వ్యవస్థను నిర్వహిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలు, మౌలిక సదుపాయాల సంస్థలకు ఆదాయం సమకూర్చడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఛార్జీల శాతం, ఏ స్థాయి లావాదేవీలకు వర్తిస్తాయనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం, నియంత్రణ సంస్థలు తర్వాత స్పష్టత ఇవ్వనున్నాయి.

# కేటీఆర్ ను కలిసిన ప్రకాష్ అంబేద్కర్

**మొదటిపేజీ తరువాయి..** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో వంచిత్ బహుజన్ అగాడీ అధినేత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బంజారా హిల్స్‌లోని కేటీఆర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పలు రాజకీయ, సామాజిక అంశాలపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డిలతో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులను ప్రకాష్ అంబేద్కర్‌కు కేటీఆర్ పరిచయం చేశారు. భేటీ అనంతరం ప్రకాష్ అంబేద్కర్‌ను కేటీఆర్ శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.



# 'మాకు ఏమైనా జరిగితే నాన్నదే బాధ్యత'..

## ఎమ్మెల్యే కుమారుడి సంచలన వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి..** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌పై ఆయన కుమారుడు సంతోష్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. తాను ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకోవడాన్ని తన తండ్రి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తమకు ఏదైనా జరిగితే అందుకు ప్రకాశ్ గౌడ్‌నే బాధ్యుడిగా భావించాలని అన్నారు. మణికొండకు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు రూపారెడ్డి కుమార్తెను తాను ప్రేమిస్తున్నానని సంతోష్ గౌడ్ తెలిపారు. ఆమెను పెళ్లి చేసుకుంటానని చెప్పగా తొలుత కుటుంబ సభ్యులు అంగీకరించలేదని చెప్పారు. తర్వాత తన ఇష్టప్రకారం పెళ్లి చేసుకోవచ్చని చెప్పడంతో గత నెలలో నిశ్చితార్థం చేసుకున్నానని వెల్లడించారు. అప్పటి నుంచి రూపారెడ్డి ఇంట్లోనే ఉంటున్నట్లు తెలిపారు. తమను అంతం చేయాలనే ఉద్దేశంతో దాదాపు 40 మందితో తన కాబోయే అత్త ఇంటిపై దాడి చేయించారని సంతోష్ గౌడ్ ఆరోపించారు. ఈ ఘటన వెనుక తన తండ్రి ఉన్నారని అన్నారు. దాడి విషయాన్ని పోలీసులకు తెలియజేసినా ఫిర్యాదును సరిగా స్వీకరించలేదని సంతోష్ గౌడ్ ఆరోపించారు. నార్సింగ్ పోలీసులు రాజకీయ ఒత్తిళ్లతో తమపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు. మీడియా ముందుకు రావడంతో తమ ప్రాణాలకు ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఇంకా స్పందించలేదు.

# రిజర్వేషన్లపై భగవత్ కీలక వ్యాఖ్యలు..

## - లబ్ధి పొందిన వారికి ప్రత్యేక సూచన

**మొదటిపేజీ తరువాయి..** రిజర్వేషన్లపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజంలో అసమానతలు ఉన్నంత కాలం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే వాటి వల్ల ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా ఎదిగిన వారు స్వచ్ఛందంగా ఆ ప్రయోజనాలను వదులుకోవాలని సూచించారు. ముంబైలోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో యువత అడిగిన ప్రశ్నలకు భగవత్ సమాధానాలు ఇచ్చారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఎంతకాలం కొనసాగాలనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. ఈ అంశాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దృక్పథంలో చూడాలని అన్నారు. రిజర్వేషన్లు రాజకీయ కారణాలతో కాకుండా సామాజిక కారణాలతో అమల్లోకి వచ్చాయని భగవత్ చెప్పారు. సమాజంలో వివక్ష ఉన్నంత కాలం వాటి అవసరం ఉంటుందని తెలిపారు. సంక్షేమ చర్యలు నిజాయతీగా అమలు చేసి సామాజిక అసమానతలు తొలగించిన రోజే రిజర్వేషన్ల అవసరం కూడా తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్ల ద్వారా ఇప్పటికే ఎదిగిన వారు తమ సమాజంలోని ఇంకా వెనుకబడిన వారికి అవకాశం కల్పించేలా కోటాను వదులుకోవాలనే ఆలోచనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి ఆలోచన ఇప్పటికే కొందరిలో కనిపిస్తోందని చెప్పారు. అలాంటి భావనను ప్రోత్సహించాలని సూచించారు. రిజర్వేషన్ల అమలును రాజకీయాలకు అతీతంగా చూడాలని భగవత్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకోవడం వల్ల సమాజంలో విభేదాలు పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. వాస్తవానికి సామాజిక ఐక్యత కోసం తీసుకొచ్చిన వ్యవస్థను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్లపై చర్చ మళ్లీ మొదలైన వేళ భగవత్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# డీప్‌ఫేక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..

## 3 గంటల్లో తొలగించాల్సిందే

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** సోషల్ మీడియాలో కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో రూపొందుతున్న డీప్‌ఫేక్ వీడియోలు, ఆడియోలు, ఫొటోలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. అక్రమ కంటెంట్‌పై ఫిర్యాదు అందిన మూడు గంటల్లోనే తొలగించాలని మధ్యవర్తి వేదికలకు (ఇంటర్మీడియరీలు) ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఈ గడువు 36 గంటలు ఉండేది. లోక్‌సభలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ వివరాలు వెల్లడించారు. డీప్‌ఫేక్‌లు, ఏఐతో రూపొందించిన తప్పుడు సమాచారం పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ నిబంధనలను బలోపేతం చేసినట్లు చెప్పారు. నగ్న చిత్రాలు, వ్యక్తుల వేషధారణను అనుకరించడం, అశ్లీల కంటెంట్ వంటి సున్నితమైన అంశాలపై వచ్చే ఫిర్యాదులను ఇకపై రెండు గంటల్లోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. గతంలో ఇందుకు 24 గంటల గడువు ఉండేది. ఏఐతో రూపొందించిన కంటెంట్‌కు స్పష్టమైన గుర్తింపు, సోర్స్ వివరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికలను కేంద్రం ఆదేశించింది. దీంతో వినియోగదారులు అది నిజమైనదా, కృత్రిమంగా రూపొందించిందా అనేది సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది. చట్టాలను ఉల్లంఘించే డీప్‌ఫేక్ కంటెంట్ తయారీ, ప్రచారాన్ని అడ్డుకునేందుకు ఆటోమేటెడ్ సాంకేతిక వ్యవస్థలను వినియోగించాలని కూడా సూచించింది. బాలల లైంగిక దోపిడీ, అనుమతి లేకుండా వ్యక్తిగత




చిత్రాల ప్రచారం, వేషధారణ మోసాల వంటి కంటెంట్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డీప్‌ఫేక్‌లను గుర్తించేందుకు ఐఐటీ జోధ్‌పూర్, ఐఐటీ మద్రాస్, ఐఐటీ ఖరగ్‌పూర్ అభివృద్ధి చేసిన ప్రత్యేక వ్యవస్థలను కూడా కేంద్రం ప్రస్తావించింది. అలాగే ఫిర్యాదుల పరిష్కారం కోసం గ్రీవెన్స్ అధికారుల నియామకం, కేంద్ర స్థాయిలో అప్పీల్ వ్యవస్థ, 'సహయోగ్' పోర్టల్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపింది.

## ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం అందిస్తున్నాం

**- రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

- **దేశంలోనే రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**
- **కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామంలో మూడు నెలల ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి లబ్ధిదారునికి ప్రతి నెల 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.గురువారం కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామం చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి రేషన్ కార్డుదారులకు మూడు నెలల ఉచిత సన్నబియ్యాన్ని మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు భద్రత, భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మన ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ప్రతినెల 6 కేజీల సన్నబియాన్ని అందిస్తుందని తెలిపారు. దేశంలో రేషన్ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని చాలా మంది వినియోగించకుండా అమ్మేయడం లేదా రీసైక్లింగ్ పేరుతో అక్రమాలకు గురి కావడం వల్ల ప్రభుత్వ ధనం వృథా అయ్యేదని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం నాణ్యంగా ఉండటంతో ప్రజలు స్వయంగా వినియోగిస్తున్నారని, ఒక్క గింజ తక్కువ వచ్చినా డీలర్లను ప్రశ్నించే స్థాయికి ప్రజల్లో చైతన్యం వచ్చిందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు మెరుగైన ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి చెప్పారు.లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎంతో బాగుందని, గతంలో రేషన్ బియ్యాన్ని విక్రయించేవాళ్లమని, ఇప్పుడు మాత్రం కుటుంబ సభ్యులే వినియోగిస్తున్నామని, ఉచిత సన్నబియ్యం వల్ల తమ కుటుంబా లకు ఎంతో మేలు జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రేషన్ షాప్ డీలర్ వై. సైది రెడ్డి, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ ఊర చెరువుకు గండి

**: సబ్‌స్టేషన్ వైపు నీటి ప్రవాహం..**





**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలోని ఊర చెరువుకు అర్ధరాత్రి దాటిన తర్వాత (గురువారం ఉదయం) గండి పడటంతో చెరువులోని నీరు భారీగా బయటకు ప్రవహిస్తోంది. చెరువు తెగిపోవడంతో ప్రవాహ నీరు సమీపంలోని తూంపల్లి సబ్‌స్టేషన్ యార్డులోకి భారీగా చేరింది.ఈ పరిణామాన్ని గమనించిన సబ్‌స్టేషన్ ఆపరేటర్ గోపాల్ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహం కారణంగా ప్రమాదాలు జరగకుండా సబ్‌స్టేషన్‌కు వచ్చే 132 కేవీ విద్యుత్ లైన్‌ను సిరికొండ నుంచి వెంటనే బంద్ (నిలిపివేత) చేయించినట్లు ఆయన తెలిపారు.కాగా, చెరువు నీరు ప్రవహిస్తున్నప్పటికీ కింద ఉన్న నివాస గృహాల్లోకి నీరు చేరలేదని గ్రామస్తులు ఊరట వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ ఐ రామ కృష్ణ వెంటనే ఘటన స్థలానికి చేరుకొని ప్రజలను అప్రమత్తం చేస్తూ అక్కడే ఉండి కామరెడ్డి వెళ్లే దారి వాహనాలను ప్రవాహం తగ్గేవరకు నిలిపి వేసి ప్రవాహం తగ్గినక వెళ్ళానిచ్చారు అయన అక్కడే ఉండి పార్యవేక్షిం చారు సంభవించే మరింత నష్టాన్ని నివారించేందుకు అధికారులు వెంటనే స్పందించి, సంఘటనా స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌కు ఘన నివాళులు

- **టిఎన్జిఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**
- **తెలంగాణ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్ : గుంటుపల్లి శ్రీనివాసరావు**






**ఖమ్మం, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా టిఎన్జిఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా టిఎన్జిఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమాన పరిరక్షణకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు.తెలంగాణ ఉద్యమ తొలి దశ నుంచి మలి దశ వరకు ఉద్యమానికి సిద్ధాంతపరంగా దిశానిర్దేశం చేస్తూ, ఉద్యమానికి మేధోబలాన్ని అందించిన గొప్ప మేధావి జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయ ఆధారాలతో దేశవ్యాప్తంగా చాటి చెప్పి ఉద్యమానికి బలమైన పునాదులు వేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.ఒక అధ్యాపకుడిగా వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేయడమే కాకుండా, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, హక్కుల పట్ల చైతన్యం కల్పించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధన, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి తెలంగాణ పౌరుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎన్జిఓస్ కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, టీఎన్జిఓస్ యూనియన్ నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, తాళ్లూరి శ్రీకాంత్, శ్రీధర్ సింగ్, పెద్దినేని రాధాకృష్ణ, బుస చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, విజయ, కోమలి, వీరన్న, కృష్ణ, సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు, రాజు, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ ఫోరంల ప్రతినిధులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కి ఘన నివాళులర్పించారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ కు ఘన నివాళులు

- **చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ**





**వైరా, ఆగస్టు 06, నేటి శుభోదయ:**
తెలంగాణ సిద్ధాంతకర్త మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా వైరా మున్సిపాలిటీలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ మురళి కృష్ణ కమిషన్ రామచంద్ర రావు చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించి స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం, మార్గదర్శకత్వం, త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు., మొక్కవోని దీక్ష, సాహసోపేత పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ జీవితం ఒక వ్యక్తి ఎంతటి మార్పుకు కారణం కావచ్చు నిరూపించే మహోన్నత ఉదాహరణని అన్నారు తెలంగాణ చరిత్రలో ఆయన స్థానం శాశ్వతమని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం మార్గదర్శకత్వం త్యాగం చి రస్మరణీయమని పేర్కొన్నారుతెలంగాణగౌరవాన్ని,సామాజికరాజకీయ అస్తిత్వాన్ని, స్వాభిమానాన్నిపరిరక్షించుకోవడమే ప్రొఫెసర్ జయశంకర్‌కు మనం అందించే నిజమైన ఘన నివాళి అని డాక్టర్ కాపర్ చంద్రకళ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుధీర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర కు ఘన నివాళులు



**వైరా, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
తెలంగాణ పితామహులు ప్రొఫెసర్ తెలంగాణ సిద్ధాంతకర్త భావితరాల వెలుగు బాటలు చూపించినటువంటి మహోన్నతమైన ఆచార్యులు కీర్తిశేషులు మన జయశంకర్ సార్ పుట్టినరోజు సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి తెలంగాణ ఉద్యమకారులు ఘన నివాళి వైరా లో అర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు :ఎస్.కె పాషా ప్రధాన కార్యదర్శి : దొంత నరసింహారావు ఉపాధ్యక్షులు: కన్నెగంటి హుస్సేన్ కోశాధికారి: వెలదండి బాబు కార్యవర్గ సభ్యులు: ఆదూరి ప్రేమ్ కుమార్ : కన్నెగంటి శ్రీనివాసరావు : మనం పత్రిక రిపోర్టర్ కృష్ణ: ఎంఎల్ పార్టీ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి : ఎస్కే లాల్మియా : పాశం అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## కుర్తుల్‌పేట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తూంపల్లి మహిపాల్ ఏకగ్రీవ ఎన్నిక



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
సిరికొండ మండలం లోని కుర్తుల్‌పేట్ గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా తూంపల్లి మహిపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ముఖ్య సమక్షంలో, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తుల సమక్షంలో ఈ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిపాల్ సేవలను గుర్తించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తూంపల్లి మహిపాల్‌కు సర్పంచ్, ఉప సర్పంచ్, పార్టీ గ్రామ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం మహిపాల్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యం

- ఉత్సాహంగా ప్రారంభమైన జర్నలిస్టుల క్రీడా పోటీలు....
- తొలి రోజు జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు..క్రీడా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టులు
- క్రికెట్ విజేతగా నిజామాబాద్ జట్టు,రన్నర్ గా ఇందూరు జట్టు



**నిజామాబాద్, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
జర్నలిస్టుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యమని నిజామాబాద్ ఏసీపి ప్రకాష్ యాదవ్ అన్నారు.స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడ పోటీలు ఉత్సాహంగా గురువారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా నిజామాబాద్ ఏసిపి ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ....ఆగస్టు 15 పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం క్రీడలు నిర్వహించడం అందులో భాగంగా మొదటిగా క్రికెట్ మ్యాచ్ ను పోలీస్ పరేడ్ మైదానంలో ఇందూరు జట్టు,నిజామాబాద్ జట్టుకు మ్యాచ్ ప్రారంభించడం జరిగిందన్నారు.క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నిర్విరామంగా ప్రతిరోజు వార్తలలో జర్నలిస్టు నిమగ్నమై ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టులకు ఈ పోటీలు ఉపశమనం కలిగిస్తాయని అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పంచ రెడ్డి శ్రీకాంత్,వాగ్మా రే సుభాష్ లు మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం జనవరి 26,ఆగస్టు15 జర్నలిస్టులకు నిర్వహించే క్రీడల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా యధావిధిగా నిర్వహించామని తెలిపారు.జర్నలిస్టులు నిత్యం వార్తల బిజిలలో ఉంటారని,ఇలా క్రీడలు ఆడడం జర్నలిస్టులకు ఈ పోటీలు ఉపశమనం కలిగిస్తాయని అన్నారు.క్రికెట్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.క్రీడాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.క్రికెట్ మ్యాచ్లను ఆర్గనైజింగ్ చేసిన ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోవింద రాజు,ఈసీ సభ్యుడు జయపాల్ లను అభినందించారు. నిజామాబాద్ జట్టు ఘనవిజయం.........ఇందూరు జట్టు మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది.బ్యాటింగ్ చేసిన ఇందూరు జట్టు నిర్మిత 15 ఓవర్లలో 112 పరుగులు చేసి ఐదు వికెట్లు కోల్పోయింది.అనంతరం బ్యాటింగ్ కు దిగిన నిజామాబాద్ జట్టు 14.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేదించి 114 పరుగులు చేసి ఘనవిజయం సాధించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు,ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం నా బాధ్యత..

- మెగా జాబ్ మేళాతో 2 వేలకు పైగా ఉద్యోగాలు
- నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి
- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ వెల్లడి....



**నిజామాబాద్, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 9వ తేదీన జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్ లో గల శ్రీరామ గారెన్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఇందులో 60 కీ పైగా ప్రముఖ జాతీయ,అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు.ప్రధానంగా 2 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పదో తరగతి,ఇంటర్మీడియట్,ఐటిఐ,డిప్లమా,డిగ్రీ,బీటెక్,పీజీ తదితర విద్యార్హతలు కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పరిశ్రమలకు నిరుద్యోగులకు మధ్య వారధిగా నిలిచి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.నిజామాబాద్ యువతలో ఎంతో ప్రతిభ ఉందని,వారికి సరైన మార్గదర్శనం అందించడం తన బాధ్యత అని పేర్కొన్నారు.ఉద్యోగాల కోసం హైదరాబాద్ బెంగళూరు వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేందుకు ప్రముఖ కంపెనీలను నేరుగా ఇందూరుకు తీసుకురావడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు.అర్హత కలిగిన ప్రతి అభ్యర్థి బయోడేటా విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులు,ఆధార్ కార్డు,పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ఉదయం 9 గంటల నుంచి హాజరుకావాలని కోరారు.అలాగే జాబ్ మేళా కు సహకరిస్తున్న కంపెనీలు,వాలంటీర్లు,భాగస్వామ్య సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టిజిఈజేఏసి చైర్మన్, టిఎన్జిఓస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన టిఎన్జిఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా నేతలు



**ఖమ్మం, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
టిజిఈజేఏసి చైర్మన్, టిఎన్జిఓస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ జన్మదిన వేడుకలను టిఎన్జిఓస్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి, మారం జగదీష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, తెలంగాణ ఉద్యోగుల ఐక్యత కోసం మారం జగదీష్ అందిస్తున్న నాయకత్వం, సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. వారు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ఉద్యోగులకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిఎన్జిఓస్ కేంద్ర సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జడ్ ఎస్ జైపాల్ పాల్గొని, మారం జగదీష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిఎన్జిఓస్ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుతూ తమ శుభాకాంక్షలను తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జిఓస్ జిల్లా నాయకులు, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, శ్రీధర్ సింగ్, రాధాకృష్ణ, కోటపాటి రుక్మారావు, వీరన్న, కృష్ణ, విజయ, కోమలి, సుధాకర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రాజు, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ త్యాగాలు మరువలేనివి

### : ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి



**ఖమ్మం, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
తెలంగాణ చరిత్రలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిరస్మరణీయుడిగా మిగిలిపోవటమే కాకుండా ఆయన త్యాగాలు మరువలేవని కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి గోపి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు గురువారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో డాక్టర్ టి శేఖర్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది జయశంకర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ గోపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి పునాదులు వేసిన సిద్ధాంతకర్త, రచయిత డాక్టర్ జయశంకర్ సేవలను విద్యార్థులకు వివరించారు. ఆనాటి ముల్కీ ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు జయశంకర్ చేసిన కృషిని కొనియాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గణంకాలతో సహా వివరించి ఆనాటి పాలకులను ప్రశ్నించిన మేధావి జయశంకర్ అని అయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమానికి అవసరం అయిన సమాచారాన్ని, ప్రోత్సాహాన్ని అందించి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆమెడ వీరన్న, డాక్టర్ వీరాంజనేయులు, డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ రవి బాబు, రాజీవ్ రాజ్, డాక్టర్ జగ్జీవన్ రావు, అద్దంకి తిలక్, రమ, రాణి, లక్ష్మి హరిత, లైబ్రరీ అసిస్టెంట్ వెంకట నర్సయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అమర్నాథ్, పర్సా వెంకట్, కృష్ణారావు , బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకట రమణ, నరేందర్, వీరబాబు, విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరాన్ని సమస్యల మయం చేసిన కాంగ్రెస్ పాలన

### -ప్రజల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం : బీఆర్ఎస్ పార్టీ నేతల విమర్శ






**ఖమ్మం, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి, నగరంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలపై మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖమ్మం నగర పాలన పూర్తిగా గాడి తప్పిందని మండిపడ్డారు. అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రజా సమస్యల పరిష్కారాన్ని పూర్తిగా విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు.నగరంలో పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి చెత్తను సకాలంలో తొలగించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక ప్రజలు రాత్రివేళ భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. గుంతలమయమైన రోడ్ల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని, పార్కులు నిర్వహణ లేక నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక ప్రజలు రాత్రివేళ భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. గుంతలమయమైన రోడ్ల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని, పార్కులు నిర్వహణ లేక నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు, నీటి కనెక్షన్ల మంజూరులో అక్రమాలు, ఇంటి పన్నుల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మున్సిపల్ డీజిల్ వినియోగంపై వచ్చిన ఆరోపణలు, పబ్లిక్ టాయిలెట్లకు అనుబంధంగా షాపుల కేటాయింపులో చోటుచేసుకున్న అవకతవకలపై స్వతంత్రంగా సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆసక్తి చూపకుండా కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత ఉద్ధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీతనం కలిగిన, పారదర్శకమైన పరిపాలన అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ఖమ్మం నగర ప్రజల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమర్, మాజీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కర్ణాటక కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మబ్బుల్, మాజీ కార్పొరేటర్లు బిక్కసాని ప్రశాంత లక్ష్మి , పల్లా రోషిలిని, శీలంశెట్టి వీరభద్రం, తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, కూరాకుల వల్లరాజు, పార్టీ నాయకులు తాజుద్దీన్, గొల్లపూడి రాంప్రసాద్, దేవ భక్తిని కిషోర్, జస్వంత్, సద్దాం షేక్, మాటేటి కిరణ్, మోరంపూడి సాయి, ఆర్ వీరభద్రం, షకీన, ఉస్మాన్, వీరేందర్, అశోక్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లా హాసని మనసు తేనే లాంటిది : పల్లా కిరణ్







**ఖమ్మం, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
పేదల పక్షపాతి, నిజమైన ప్రజా నాయకులు కీ.శే పల్లా జాన్ రాములు మనవరాలు, ప్రముఖ సమాజ సేవకులు పల్లా కిరణ్ కుమార్తె పల్లా హాసిని పుట్టినరోజు సందర్భంగా గురువారం నిరుపేద అనాధ బాలికలకు శానిటరీ పాడ్స్, కాళ్లకు కొత్త చెప్పులు పంపిణీ చేసి, బాలికల మధ్య కేక్ కట్ చేసి, వారికి చాక్లెట్లు, కేక్ పంపిణీ చేసి అనాధ బాలికలకు అండగా నిలిచిన పల్లా కిరణ్.ఖమ్మం నగరం లో గల ఖమ్మం శాంతినగర్ ఏరియాలో శాంతి నగర్ బాల బాలికల స్కూల్ నందు చదువు కుంటున్న నిరుపేద బాలికలకు శానిటరీ పాడ్స్ లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో, అదేవిధంగా సెయింట్ మేరీస్ బాలికల హాస్టల్లో నివసిస్తున్న అనాధ బాలికలకు పాదరక్షలు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో పల్లా కిరణ్ దృష్టికి తీసుకు రాగా తన కుమార్తె పల్లా హాసిని పుట్టినరోజు సందర్భంగా ఆ బాలికల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని బాలిక లకు ఆరు నెలలకు సరిపడా శానిటరీ పాడ్స్, కాళ్లకు కొత్త చెప్పులు ఇచ్చి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్. గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్, పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యావసర సరుకులు, బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక, ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగు లకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు, యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

# ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న నిరుద్యోగి వేణుకు లక్ష రూపాయలు అందజేత



**ఖమ్మం, ఆగస్టు 06,, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటిచెప్పారు.ఉద్యోగాల భర్తీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటిఫికే షన్లు జారీ చేయకపోవడంతో మానసిక ఆందోళనకు గురైన గడ్డం వేణుకుమార్ గౌడ్ ఈనెల ఒకటవ తేదీన ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం వాస్తవ్యులు గడ్డం భద్రయ్య కుమారు డైన వేణుకుమార్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎంఎస్సీ పూర్తి చేసి ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు సంసిద్ధమవు తున్నారు.అయితే, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసీ,అవి విడుదల కాకపోవడంతో తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మ హత్యకు యత్నించి ఆస్పత్రి పాలయ్యారు.వేణు చిన్నగా కోలుకుని బుధవారం సాయంత్రం ఇంటికి చేరుకున్నారు.పా ర్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో తీరిక లేకుండా ఉన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు వేణు ఉదంతం గురించి తెలిసి తీవ్ర విచారం ప్రకటించారు. అలాగే,వేణుకు తన వంతు సాయంగా ఎంపీ రవిచంద్ర జేడీప్ప మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంఛార్జి లింగాల కమల్ రాజ్ ద్వారా లక్ష రూపాయలు పంపించి దయార్ద్ర హృదయాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పంపిన లక్ష రూపాయల నగదును వేణు,ఆయన తండ్రి భద్రయ్యలకు కమల్ రాజ్ గురువారం అందజేసి ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి,యువజన వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, సర్పంచ్ సలీమా ఖాసీం,ఉప సర్పంచ్ రమాదేవి,మాజీ ఎంపీటీసీ నానబాల కిరణ్,మాధవి, కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేటర్ గుణచరిత్,వేణు సోదరుడు వెంకటేష్, పాల్వంచ రాజేష్,నానబాల హరీష్, వీరాస్వామి,సెల్వరాజ్,కోటయ్య, సతీష్,ఉపేంద్రాచారి,నజీర్,నా నబాల హరినాథ్ బాబు,షేక్ నబీ, షేక్ సలాం తదితరులు పాల్గొని ఎంపీ వద్దిరాజు దయాగుణాన్ని కొనియాడారు,ఆయ నకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపిన మామిడి వెంకటేశ్వర్లు



**ఖమ్మం,ఆగస్టు 06, నేటి శుభోదయ :**
2026 – 27 సంవత్సరానికి మత్స్యకారులకు ప్రభుత్వం ఉచిత చేప పిల్లల కొరకు 116 కోట్లు బడ్జెట్ ను ప్రకటించిన సందర్భంగా జిల్లా మత్య పారిశ్రామిక సహకార సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ అభివృద్ధి మంత్రివర్యులు వాకటి శ్రీహరి ముదిరాజ్ కృషితో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిధులు కేటాయించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఖమ్మం జిల్లా లోని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు , పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీ లకు జిల్లా మత్స్యకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రభుత్వానికి మత్స్యకారుల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు . ఈనెల 4వ తారీఖు మంగళవారం రోజున రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి 33 జిల్లాల అధ్యక్షులు తో హైదరాబాదు తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కొరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తుందని తెలుపుతూ ఆగిపోయిన ఇన్సురె షన్ పాలసీని పొడిగిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధి కొరకు మోటార్ సైకిల్స్ , వలలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు . ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రాన్ని మత్స్య సంపదలో ముందించుతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా మత్య పారిశ్రామిక సహకార సంఘం – ఖమ్మం డైరెక్టర్లు కన్నబో యిన శ్రీనివాసరావు , ఆత్మకూరు వీరబాబు , సర్పంచులు ఎస్కే కాసిం , మద్దుల నాగేశ్వరరావు , తురక వెంకన్న , చెన్న బోయిన వెంకటేశ్వర్లు , శీలం శ్రీను , బొమ్మన పోయిన వెంకయ్య , ముద్రబో యిన రాంబాబు , పిట్టల కొండయ్య , పిట్టల బుచ్చయ్య , పంగా వెంకన్న మరియు కార్యదర్శులు షేక్ నాగులు మీరా , తౌడ బోయిన కృష్ణ , బోయిన రామయ్య , దొండా దుర్గయ్య , పల్లెబోయిన వెంక ట్రామయ్య , చింతల సంపత్ కుమార్ , ధరావత్ శ్రీను , పులి బుజ్జి సత్యనారాయణ , తోటపల్లి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు .

# మున్సిపాలిటీకి కొత్త ట్రాక్టర్ 4 చెత్త డంపింగ్ వ్యాన్లు






**వైరా, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
వైరా మున్సిపాలిటీకి ఒక ట్రాక్టర్ ట్యాంకర్ 20 వార్డు లకు అందు బాటులో ఉండటంవలన సరిపడా మరో కొత్త ట్రాక్టర్ ను కొనుగోలు చేసినట్లు అదేవిధంగా 4చెత్త డంపింగ్ వ్యాన్లనుకూడాఅందుబా టులోకితీసుకొస్తున్నామని మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈరోజు మున్సిపల్ కార్యా లయలో వైరా మున్సిపాలిటీ కి కొత్త టాక్టర్ను కొనుగోలు చేసి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ కమి షనర్ రామచంద్రరావు ప్రారంభిం చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సుధీర్ కౌన్సిలర్లు సుమతి కిన్నెర కృష్ణ చిలకా కోటయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# రూ.3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయి దహనం

- **32 కేసుల్లో స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల నిర్వీర్యం**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న రూ.3.50 కోట్ల విలువైన 696.1 కిలోల గంజాయిని గురువారం దహనం చేశారు.కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్న 316.07 కిలోలు, భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లోని 329.51 కిలోలు, పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌లోని 43.62 కిలోలు, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌లోని 6.90 కిలోల గంజాయిని ప్రభుత్వ అనుమతి పొందిన ఏడబ్ల్యూఎస్ గంజాయి దహన కేంద్రం, తల్లాడ మండలం గొపాల్‌పేటలో శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేశారు.జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్లలో నమోదైన మొత్తం 32 కేసులకు సంబంధించిన గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు దహనం చేసినట్లు అధికా రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఈఎస్ శ్రీనివాసరెడ్డి, సీఐలు మరియు ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను కళాకారులను గుర్తించాలి.

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కమిటీ సభ్యులు గిద్ద గిరి సత్యనారాయణ డిమాండ్. ఓం**



**ఏన్కూర్, ఆగస్టు 06, నేటి శుభోదయ :**
మహబూబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన కళాకారుల పాదయాత్ర ఏన్కూర్ మండలానికి చేరుకున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు గిద్ద గిరి సత్యనారాయణ ఆధ్వర్యంలో కళాకారులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా గిద్దగిరి సత్యనారాయణ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉద్యమకారులను, కళా కారులను గుర్తించి గుర్తింపు కార్డు తో పాటు 250 గజాల ఇంటి స్థలాన్ని 25 వేల రూపాయల పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం కాంపల్లివంశీ ,మేడ జ్యోతి ,పగిడి పోలు వెంకట్రావు, రాజా రమేష్ అనుదీప్, ఆవుల గోపయ్య గౌడ ,తెలం గాణ ఉద్యమకారులు నల్లమోతు రమేష్, తాళ్లూరి వెంకటప్పయ్య, దేశనిగ ణేష్, సుందరం తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి నుండి 'చలో సరూర్ నగర్'కు కదిలిన తెరాస శ్రేణులు

- తెరాస మండల అధ్యక్షుడు వద్దే సాయి



**తలకొండపల్లి,ఆగస్టు 6, నేటి శుభోదయ :** సమాన హక్కులు – సమాన అవకాశాలే లక్ష్యంగా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ"కు తలకొండపల్లి మండల తెరాస శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. తెరాస నాయకురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు మండల యువజన విభాగం అధ్యక్షుడు వద్దే సాయి మరియు (రామ్ సుల్తాన్) ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గురువారం తలకొండపల్లి నుంచి సరూర్ నగర్ కు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వద్దే సాయి మాట్లాడుతూ..సామాజిక న్యాయ తెలంగాణ సాధనే ధ్యేయంగా ఈ సంకల్ప సభను విజయవంతం చేయడానికి తరలివెళ్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెరాస కల్వకుర్తి ఇన్చార్జి రవి రాథోడ్, ముఖ్య నాయకులు ఆంజనేయులు,శ్రీను,అంజి,లక్ష్మణ్,వెంకటయ్య, మల్లయ్య, సాయిలు,హనుమాన్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్



**ఖమ్మం, ఆగస్టు 6, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ తనదైన మేధస్సుతో తొలి మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని ఎస్ఆర్ బిజిఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా పేర్కొన్నారు.గురువారం ఆచార్య జయశంకర్92 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా దార్శనిక మార్గాన్ని స్మరించుకున్నారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి,ఐ.క్యూఏసీ కోఆర్డినేటర్ డా.ఎం.సునంద,ఏ.ఓ ఉమ, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ అధ్యాపకులు డా.లక్ష్మణరావు,డా.పిచ్చయ్య,డా.వై.రవివర్ధన్,ధర్మయ్య ఎం వి.రమణ,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ లో హరితహారం






**సంగారెడ్డి, ఆగస్టు 6,నేటి శుభోదయ :** సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ అరవిందశ్రీ ప్రిన్సిపాల్ సుప్రియ ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ అరవిందశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరం ఒక చెట్టు నాటి వర్షపాతాన్ని పెంపొందించాలి అని అన్నారు .వర్షాలు మంచిగా కురిస్తేనే పంటలు పండుతాయి పంటలు పండితే రైతు సంతోషంగా ఉంటాడు రైతు సంతోషంగా ఉంటే దేశం సంతోషంగా ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరం కూడా పర్యావరణాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరి జన్మదినం రోజు ఒకటి లేదా రెండు చెట్లు నాటి పర్యావ రక్షణ పరిరక్షణ కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వృక్షాకారంలో కూర్చుని చెట్లు నాటాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజావాణి ధరఖాస్తులకు విశేష స్పందన : నూతి



**ఖమ్మం, ఆగస్టు 06, నేటి శుభోదయ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రతి గురువారం ప్రజావాణి ప్రక్రియలో భాగంగా 15 వ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలలనుండి ప్రజలు సమస్యలతో వస్తున్నారని, దరఖాస్తుల ద్వారా సమస్యలను తెలుపుతున్నారని, అట్టి దరఖాస్తులను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ద్వారా పరిష్కరి స్తున్నామని,కొన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని, ఈరోజు 18 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,కిలారు అనిల్ కుమార్, మూడు ముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, బండి మాధవరావు, నాయిని సునీత, దామా స్వరూప, పాటి నర్సయ్య,టి పి సి సి యస్ సి సెల్ వైస్ చైర్మన్ దర్జీ చెన్నారావు, పుచ్చకాయల సోమిరెడ్డి, గోవిందు శ్రీను ,హలావత్ అర్జున్,గంగిశెట్టి ప్రసాద్, బ్రహ్మారెడ్డి,మర్సకట్ల బాబు,కిలారు వెంకటరమణ,గజ్జి సూర్యనారాయణ, ఆజ్గర్,పురుషోత్తం , మహమూద్,పంది రాజు గౌడ్ , ఫరీద్ ఖాద్రి ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక విద్యా పర్యటనలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు



**ఖమ్మం, ఆగస్టు 6, నేటి శుభోదయ :** విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్టార్టప్ వ్యవస్థ, ఇంక్యుబేషన్, హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లపై అవగాహన కల్పించే లక్ష్యంతో తమ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ ఆవిష్కరణ కేంద్రాలైన ఉయ్-హబ్, టి-హబ్, టి-వర్క్స్ లను పారిశ్రామిక విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిపుణులు విద్యార్థులకు స్టార్టప్‌ల స్థాపన, ఇంక్యుబేషన్ ప్రక్రియ, వినూత్న ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలచే విధానం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు విద్యార్థుల సమస్య పరిష్కార సామర్థ్యాన్ని, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. టి-వర్క్స్ లో అత్యాధునిక ప్రోటోటైపింగ్ సదుపాయాలు, డిజైన్, తయారీ సాంకేతికతలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. కళాశాల వైస్-ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ ఉయ్-హబ్‌లో మహిళా పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాల గురించి తెలుసుకోగా, టి-హబ్‌లో స్టార్టప్‌ల అభివృద్ధి, మెంటరింగ్, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి ఇంక్యుబేషన్ విధానాలపై విద్యార్థులు సమగ్ర అవగాహన పొందారని తెలిపారు. ఈ పారిశ్రామిక విద్యా పర్యటన ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూవర్షిప్), పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం పట్ల మరింత ఆసక్తిని పెంపొందించుకున్నారని, భవిష్యత్తులో హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు, స్టార్టప్ కార్యక్రమాల్లో చురుకుగా పాలొనేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, ఇన్నోవేషన్ సెల్ ఇన్‌ఛార్జ్ పి. అశ్విని, టి.పి.ఒ. డాక్టర్ యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య పరిచిన ప్రజా చైతన్య యాత్ర

- ఎర్రజెండాల రెపరెపల మధ్య ఖమ్మం రూరల్‌లో ఉత్సాహంగా ప్రారంభం
- తల్లంపాడు నుంచి పొన్నెకల్లు వరకు కదం తొక్కిన కామ్రేడ్స్
- ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగిన సిపిఐ పాదయాత్ర




**ఖమ్మం, ఆగస్టు 6, నేటి శుభోదయ :** "బదలావ్ జరూరి హై, మార్పు కావాలి" అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఖమ్మం రూరల్ మండలంలో గురువారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. ఎర్రజెండాల రెపరెపలు, విప్లవ నినాదాలు, డప్పుల మోగింపులతో తల్లంపాడు గ్రామం చైతన్య వేదికగా మారింది.తల్లంపాడు వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ యాత్రకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డప్పు కొట్టి శ్రీకారం చుట్టగా, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎర్రజెండాలను చేతబట్టి కామ్రేడ్స్ క్రమశిక్షణతో హైవేపై ముందుకు సాగుతూ ప్రజల్లో చైతన్యాన్ని నింపారు.యాత్ర తల్లంపాడు నుంచి పొన్నెకల్లు వరకు సాగుతూ దారిపొడవునా గ్రామ ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, ఇబ్బందులు, స్థానిక అవసరాలను తెలుసుకుంది. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత బలోపేతం చేస్తామని సిపిఐ నాయకులు హామీ ఇచ్చారు.ఈ ప్రజా చైతన్య యాత్ర మద్దులపల్లి, వరంగల్ క్రాస్ రోడ్డు, పెద్దతండా, నాయుడుపేట, చిన్నతండా, తాళ్లేసి తండా, ఎదులాపురం, గొల్లగూడెం, ముత్తగూడెం గ్రామాల మీదుగా కొనసాగింది. అనంతరం రెడ్డిపల్లి, ఎం. వెంకటాయపాలెం, కాచిరాజుగూడెం, కసన తండా, తనగంపాడు, తీర్థాల, కామంచికల్లు, రామన్నపేట మీదుగా దానవాయిగూడెం వరకు పాదయాత్ర కొనసాగనుంది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, సామాన్య ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ యాత్రకు గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అలాగే కళాకారులు పాడిన పాటలు ఆడిన ఆట ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి . విప్లవ నినాదాలతో మారుమోగిన ఈ పాదయాత్ర ఖమ్మం రూరల్‌లో రాజకీయ, సామాజిక చైతన్యానికి కొత్త ఊపునిచ్చిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# కోటి రూపాయల నిధులతో 5వ వార్డుకు కొత్త ఊపు

**వైరా, ఆగస్టు 6, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5th వార్డులో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో మున్సిపాలిటీ నిధుల నుంచిరూ.1కోటిమంజూరుకాగా, ఆ నిధులతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో వార్డు సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదిత డ్రైనేజీ నిర్మాణ ప్రాంతాలను పరిశీలించి, అవసరమైన కొలతలను సేకరించారు. పనులు నాణ్యతతో, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా , ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఆయన చొరవతో ఐదవ వార్డుకు రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయనీ, వాటితో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పారు.అలాగే వార్డును పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్ది అన్ని మౌలిక సదుపాయాలతో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస రావు కొప్పురావూరి శబరినాథ్ , తాటికొండ రాము, రంగ సాయి కమల్ , దోనోజు సుబ్బారావు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యమపాశాలుగా మారిన విద్యుత్ తీగలు

**-వెంటనే డిఈ జోక్యం చేసుకోని,ఏఈ నిర్లక్ష్యంపై చర్యలు చేపట్టాలి : రైతులు గ్రామస్తుల అగ్రహం**

**వరంగల్, ఆగస్టు 6, నేటి శుభోదయ :** వ్యవసాయ పంట పొలాల్లో కరెంట్ తీగలు చేతికందేలా వేలాడుతుండడంతో రైతులకు ప్రమాదకరంగా మారుతున్నాయి.విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రాణాంతకంగా మారినా సంబంధిత ఆధికారులు పట్టించుకోవడం లేదు.స్థానిక సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు.వరంగల్ జిల్లా సంగెం మండలం, ఎల్గూర్ రంగంపేట గ్రామ పరిధి లోని ఎర్రగడ్డ వ్యవసాయ ప్రాంతంలోని మజ్జిగ లక్ష్మీనారాయణ వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగలు ఇలా చేతికందేలా వేలాడుతున్నాయి. పొలాల్లోకి వెళ్లాలన్నా, వైర్ల కింద పని చేయాలన్నా ట్రాక్టర్లు,హార్వేస్టర్ల డ్రైవర్లు, కూలీలు బేంబెలెత్తుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే వైర్లను సరిచేయాలిఈ సమస్యను పలుమార్లు సంబంధిత లైన్‌మెన్, మండల ఏఈ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనంగా అధికారులు మారారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శివారులోని పంట పొలాల్లో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతుండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. తక్కువ ఎత్తులో ఉన్న ఈ వైర్లు వ్యవసాయ పనులకు వెళ్లేవారి ప్రాణాలకు ముప్పుగా మారాయని, అధికారులు స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకర స్తంభాలను మార్చి, వైర్లను సరిచేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం



జరిగితే రాత్రి వేళల్లో కొత్తగా వచ్చే రైతులు, కూలీలు లేదా దారిన వెళ్లే వారు తెలియక ప్రమాదానికి గురైతే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? ఏదైనా ప్రాణనష్టం జరిగితే దానికి బాధ్యులు ఎవరు?అని రైతులు ప్రశ్నిస్తున్నారు.విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ (డిఈ) లేదా (ఏడిఈ)అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి,యమపాశాలుగా మారిన విద్యుత్ తీగలను తక్షణమే సరిచేయ్యలని,సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ప్రమాదం జరగకముందే



తీగలను సరిచేయాలి –స్థానికుడు బందెల రమేష్ బాబు పంటపొలాల వద్ద కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను ప్రమాదం జరుగకముందే విద్యు త్‌శాఖ అధికారులు వెంటనే సరిచేయాలి. గ్రాయా ల్లో ప్రస్తుతం వరినాట్లు జరుగుతున్నాయి.ట్రాక్టర్లు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నా యి.గతంలో పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు తగల డంతో పశుగ్రాసం తరలిస్తున్న ట్రాక్టర్లు దగ్దమయ్యాయి. నష్టం జరుగకముందే అధికారులు చర్యలు చేపట్టాలి.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో సుష్మా స్వరాజ్ పోరాటం ఆదర్శం

**హఫీజ్ పేట్, ఆగస్టు 6, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కోసం పార్లమెంట్ లో తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకురాలు సుష్మ స్వరాజ్ హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో,హుడా కాలనీలో బీజేపీ జాతీయ సీనియర్ నాయకురాలు,మాజీ ముఖ్యమంత్రి,మాజీ కేంద్ర మంత్రి,తెలంగాణ చిన్నమ్మ , సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది,ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.తెలంగాణ కోసం చావకండి తెలంగాణ చూడడం కోసం బ్రతకండి అని,ఒక తల్లిగా,బాధ్యత కలిగిన రాజకీయ నాయకురాలిగా, స్వరాష్ట్రం కోసం చనిపోతున్న తెలంగాణ విద్యార్థి కిశోరాలకు ధైర్యం కల్పించే విధంగా భరోసా ఇచ్చిన తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి, బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి బుచ్చిరెడ్డి , మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రవి గౌడ్ , జిల్లా బీజేపీ కౌన్సిలర్ మెంబర్ ఆళ్ల వరప్రసాద్, బీజేపీ నాయకులు సత్యానారాయణ రాజు , కాలనీ వాసులు రామారావు , బీజేపీ నాయకులుశేఖర్ ముదిరాజ్ , అశోక్ ముదిరాజ్ , రామ్ రెడ్డి,శ్రీకాంత్ ,లోకేష్ , నరేష్ ,విజయ్ ఇతరులు పాల్గొన్నారు.




# తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా

**సంగారెడ్డి, ఆగస్టు 6, నేటి శుభోదయ :** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.: తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, 1934 ఆగస్టు 6న జన్మించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, స్వాభిమానం, సమాన అభివృద్ధి కోసం అంకితం చేశారని తెలిపారు. ఆయన కేవలం విద్యావేత్త మాత్రమే కాకుండా తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, గొప్ప ఆలోచనాపరుడిగా, సమాజ సంస్కర్తగా చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.తెలంగాణ సమస్యలను చారిత్రక, ఆర్థిక, సామాజిక కోణాల్లో విశ్లేషించి, వాస్తవాలను ఆధారాలతో ప్రజల ముందుంచారని తెలిపారు. ఆయన ఉద్యమం ద్వేషానికి కాదు, ప్రజాస్వామ్యానికి, న్యాయానికి, సమానత్వానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అందుకే ఆయనను తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా ప్రజలు చిరస్థాయిగా గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. జయశంకర్ సార్ బోధించిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవ వంటి ఆదర్శాలను యువత ఆచరణలో పెట్టాలని, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పోలీసు శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు రాజ్యాంగ విలువలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందని, జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలతో కలిసి శాంతియుత, సురక్షిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి






పద్మావతి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐ డానియెల్, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.

# అంగరంగ వైభవంగా ఇశ్రీతాబాద్ లో బోనాల ఊరేగింపు



**సంగారెడ్డి, ఆగస్టు 6, నేటి శుభోదయ :** ఇశ్రీతాబాద్ గ్రామంలో పోచమ్మ తల్లి ఆశడమాషా బోనాలు ఘనంగా నిర్వహించటం జరిగింది ఇంటి బోనాలు ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలరాంఅనిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కోడూరి రాములు ముదిరాజ్ సంగం సభ్యులు. మహిళలు. వార్డ్ సభ్యులు అందరు పాల్గొన్నారు

# కొండాపూర్ చెరువును సందర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాదు, ఆగస్టు 6, నేటి శుభోదయ :** సిరికొండ మండల పరిధిలోని కొండాపూర్ చెరువు గత అర్ధరాత్రి తెగిపోయిన సంగతి తెలుసుకొని స్థానిక రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కొండాపూర్ గ్రామాన్ని సందర్శించారు.ఎమ్మెల్యే వెంట మండలంలోని అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పలు గ్రామాల ప్రజలు ఉన్నారు. చెరువు కింది పొలాలు నష్టం చూసి అంచనా వేయమని స్థానిక ఏవో (AO) ను ఆదేశించారు. ఆర్ అండ్ బి (R&B) అధికారులతో మాట్లాడి తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. చెరువును సర్వే చేసి అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మార్వో ను కోరారు. చెరువులోని కబ్జాదారులు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలిపారు.




# 20వ వార్డులో డ్రైనేజీ నిర్మాణానికి రూ. కోటి రూపాయలు మంజూరు

- పనుల కొలతలను పరిశీలించిన కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు



**వైరా, ఆగస్టు 6, నేటి శుభోదయ :** వైరా మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా 20వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మంజూరు చేసిన రూ.1 కోటి నిధులతో చేపట్టనున్న పనులకు గురువారం అధికారులు కొలతలు, ఎస్టిమేషన్ ప్రక్రియ చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ డా. కాపా చంద్రకళ మురళీకృష్ణ సూచనల మేరకు, 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబుతో కలిసి బీసీ కాలనీలో పర్యటించి డ్రైనేజీ నిర్మాణ పనుల కొలతలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పువ్వాళ్ల రాము, సుతకాని ప్రేమ్‌చంద్, యడ్ల పృథ్వి, సుతకాని శ్రీకాంత్, జంపన్న, రాకేష్, గురవయ్య, మంగయ్య, సుమన్, మోషే, కళ్యాణ్, రాజారావు, చార్లెస్, లవ్ కుమార్, ముస్తఫా తదితర నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం



**ఏన్కూర్, ఆగస్టు 6, నేటి శుభోదయ :** తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అత్యంత శ్రేష్టమైనదని ఏన్కూరు మండల ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ అన్నారు. తల్లిపాల వారోత్సవ భాగంగా ఏన్కూర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ముర్రుపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అని, తల్లిపాలు మొదట టీకాగా పనిచేస్తుందని, ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా శిశువుకు ఇవ్వాలని , తల్లిపాలల్లో అనేక రకాల పోషకాలు ఉంటాయని ఆమె తెలిపారు. గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# MLA క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**సంగారెడ్డి, ఆగస్టు 6, నేటి శుభోదయ :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తిని కొనియాడుతూ ఆయన ఆశయాలను భావితరాలకు చాటిచెప్పాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కొత్తపల్లి శ్రీకాంత్, దశరథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి, నాయకులు విఠల్, రామగౌడ్, అజీమ్, వాజిద్, రవి, లతీఫ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలతో వినాయక్‌నగర్ రహదారి దుస్థితి.. మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి : సంఘ సేవకులు షేర్ల అనిల్ కుమార్



**నేరెడ్ మెట్, ఆగస్టు 6, నేటి శుభోదయ** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వినాయక్‌నగర్ ప్రధాన రహదారి గుంతలమయంగా మారి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వినాయక్‌నగర్ రైల్వే గేటు వద్ద భారీ గుంతలు ఏర్పడటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని, వర్షపు నీటితో గుంతలు కనిపించక మరింత ప్రమాదకరంగా మారిందని చెబుతున్నారు.మరోవైపు, వాజ్‌పేయినగర్ రైల్వే గేటు వద్ద అండర్‌బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా మరో వారం రోజుల్లో గేటు మూసివేసే అవకాశం ఉండటంతో ఆ మార్గంలోని రాకపోకలను వినాయక్‌నగర్–రామకృష్ణపురం రైతుబజార్, కాకతీయనగర్ రహదారుల వైపు మళ్లించాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. ఇప్పటికే ఇరుకుగా ఉన్న ఈ రహదారులపై వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తుగా గుంతలను పూడ్చి, దెబ్బతిన్న రహదారులకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు, సామాజిక సేవకులు షేర్ల అనిల్ కుమార్ సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మైలారం పాఠశాలకు రూ. 5,000 విలువైన క్రీడా సామగ్రి విరాళం



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, ఆగస్టు 6, నేటి శుభోదయ :** ధర్పల్లి మండలం మైలారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన పూర్వ విద్యార్థి కోలా టైటస్ రూ. 5,000 విలువైన క్రీడా సామగ్రిని బహుకరించారు.ఇటీవల ఉద్యోగంలో పదోన్నతి (ప్రమోషన్) పొందిన సందర్భంగా, తన చిన్ననాటి పాఠశాల పట్ల ఉన్న అభిమానంతో ఆయన ఈ విరాళాన్ని అందజేశారు. విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దారుఢ్యం, క్రీడలు కూడా ఎంతో అవసరమని, వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఈ సామగ్రి ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామీణ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు క్రీడా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. తన స్వగ్రామ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహానికి ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థి కోలా టైటస్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావ్య మధు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా ప్రతిభకు వేదికగా-ఫెమినైన్ 2026 ఫెస్ట్ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో



**సోమాజిగూడ, ఆగస్టు 6 , నేటి శుభోదయ :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ సర్కిల్లో ఆగస్టు 23న బేగంపేట ఫ్యామిలీ వరల్డ్‌లో నిర్వహణ విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు,ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు.మహిళా విద్యార్థినులు, మహిళా అధ్యాపకుల్లోని ప్రతిభ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను వెలికితీసేందుకు ఫెమినైన్ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల 2026 ఫెస్ట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్ డా. కె. జయశంకర్, ప్రొఫెసర్ డా. శ్రీనివాస బాబా, స్టాన్లీ అండ్ మెథడిస్ట్ ప్రిన్సిపాల్ స్కేట్ ప్రొఫెసర్ డా. బి.ఎల్. రాజు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవం ఆగస్టు 23, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ బేగంపేటలోని ఫ్యామిలీ వరల్డ్‌లో జరగనుంది. రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన మహిళా విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు ఇందులో పాల్గొనే అవకాశం కల్పించారు. కార్యక్రమంలో సాంకేతిక, సాంస్కృతిక విభాగాలకు చెందిన పలు పోటీలు నిర్వహించనున్నారు.ప్రతి పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు పాయింట్లు కేటాయించి, వివిధ విభాగాల్లో సాధించిన మొత్తం పాయింట్ల ఆధారంగా అత్యధిక మార్కులు సాధించిన కళాశాలకు ప్రతిష్ఠాత్మకమైన ఫెమినైన్ కళాశాల టైటిల్‌ను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.అలాగే ఫ్యాషన్ వాక్‌లో అత్యుత్తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వాన్ని ప్రదర్శించిన మహిళా విద్యార్థినికి ఫెమినైన్ మిస్ కళాశాల మహిళా అధ్యాపకురాలికి ఫెమినైన్ ఆచార్యాన్ని కళాశాల 2026 బిరుదులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఫెమినైన్ ఉమెన్స్ క్లబ్ అధ్యక్షురాలు అను చౌదరి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి , సెక్రటరీ ఆశాదేవి తదితరులు మాట్లాడుతూ, విజేతలకు నగదు బహుమతులు,ట్రోఫీలు,ప్రశంసాపత్రాలుఅందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ ప్రతిభను స్వేచ్ఛగా ప్రదర్శించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, కళాత్మక నైపుణ్యం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని కల్పించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆవిష్కరించిన ఫెమినైన్ కళాశాల 2026 ఫెస్ట్' పోస్టర్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీడియా ప్రతినిధులను కోరారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలల మహిళా విద్యార్థినులు,మహిళా అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# నకిలీ ఆర్ఎంపీలు... 16 మంది పై మెడికల్ కౌన్సిల్ కేసులు



**వరంగల్, ఆగస్టు 6, నేటి శుభోదయ :** గ్రామాల్లో,మండల,పట్టణ నగంరంలో జ్వరం, ఒళ్లునొప్పులు, ఇలా వ్యాధి ఏదైనా ముందుగా వెళ్లేది దగ్గర్లోని ఆర్ఎంపీ వద్దకే. రోగాలను నయం చేస్తారనే భరోసాతో వైద్యుడి దగ్గరకు వెళ్లి వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నారు అయితే కొన్ని సంఘటనల వల్ల చికిత్స చేస్తున్నది నిజంగా వైద్యుడా లేదా నకిలీ వైద్యుడా అనే అనుమానం వస్తుంది. తాజాగా నకిలీ డిగ్రీలతో చికిత్స చేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలపై తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ) కొరడా ఝులిపించింది.పలువురి నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా టీజీఎంసీ తనిఖీలువరంగల్ నగరంలో గత కొన్ని నెలలుగా నకిలీ వైద్యులపై తరచూ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్న తెలంగాణ వైద్య మండలి (టీజీఎంసీ)ఈ మేరకు కేసులు నమోదు చేసినట్లు (టీజీఎంసీ)అధికారులు తెలిపారు. పలువురి నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా మెడికల్ కౌన్సిల్ అధికారులు గురువారం గ్రేటర్ వరంగల్ పరిధిలో అర్హత లేకుండా అక్రమంగా వైద్యం అందిస్తున్న నకిలీ వైద్యులపై వైద్య ఆరోగ్య శాఖాధికారులు తీవ్ర స్థాయిలో చర్యలు చేపట్టారు.శివనగర్, కరిమాబాద్, కీర్తినగర్, కాజీపేట, ఊరుగొండ, ఊర్సు, ఫోర్ట్ వరంగల్ ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తుతో చేపట్టిన తనిఖీల్లో 16 మంది నకిలీ వైద్యులు అని తేలిన వారిపై ఆయా పోలీస్ స్టేషన్ ఫరిధిలో ఎన్ఎంసి చట్టం 34,54 టిఎస్ఎంపిఆర్ చట్టం 22 ప్రకారం కేసులు నమోదు చేశామని వెల్లడించారు. మరికొంత మంది ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ పరిధి దాటి వైద్యం చేస్తున్నారని, రాష్ట్రంలో పూర్తిగా ఎన్ఎంసీ చట్టాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 400 మందికి పైగా కేసులు వేసినప్పటికి ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ తీరు మార్చుకోకుండా పరిధి దాటి వైద్యం చేస్తూ అమాయక ప్రజల అవసరాన్ని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.కేసులు నమోదైన నకిలీ వైద్యులుఎ. రాములు––శివనగర్కమలాకర్ –జయశ్రీ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, కీర్తినగర్బండి రమేష్ –శ్వేత ఫస్ట్ ఎయిడ్ సెంటర్, శివనగర్వెంకటేశ్వర్లు –వెంకటేశ్వర క్లినిక్, కీర్తినగర్బాబురావు––శివనగర్ఎ. రమేష్ ––కావ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్, ఫోర్ట్ రోడ్కృష్ణమూర్తి––కరిమాబాద్టి. రాజమౌళి––విజయదుర్గ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, కరిమాబాద్శివశంకర్––ఊర్సుగడ్డం హరీష్––ఊర్సుగడ్డం శ్రీనివాస్––ఊర్సుఎం. సిద్దేశ్వర్ ––జయలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, కరిమాబాద్జి. రామకృష్ణ––ఫోర్ట్ వరంగల్కుమారస్వామి––కాజీపేటసుధాకర్ ––కాజీపేటజి. వెంకటరాములు––ఊరుగొండరిజిస్ట్రేషన్ దుర్వినియోగం.. వైద్యురాలికి నోటీసులుకావ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు ఎ. రమేష్ తన క్లినిక్‌లో నమోదిత వైద్యురాలు డా. శ్రీహిత వైద్య రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను దుర్వినియోగం చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ నేపథ్యంలో డా. శ్రీహితకు టీజీఎంసీ షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడించింది. నమోదిత వైద్యులు తమ రిజిస్ట్రేషన్‌ను ఇతరులకు వినియోగించుకునేలా ఇవ్వడం తీవ్రమైన వృత్తిపరమైన ఉల్లంఘన అని మండలి స్పష్టం చేసింది. అబార్షన్లు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నకిలీ వైద్యుడు రుద్ర భాస్కర్ తనిఖీల సమాచారం అందగానే పరారయ్యాడు. మరో నకిలీ వైద్యుడు లక్ష్మీనారాయణ కేసుల భయంతో తన క్లినిక్‌లోని బెడ్లు, వైద్య పరికరాలు, వాడిన సిరంజీలు, మందుల సీసాలు తొలగించినట్లు అధికారులు గుర్తించారు. నకిలీ వైద్యం, అనుమతి లేని క్లినిక్‌లు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ల పేరుతో చట్టవిరుద్ధ వైద్య సేవలు, నమోదిత వైద్యుల పేర్లు, రిజిస్ట్రేషన్ దుర్వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని టీజీఎంసీ హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ప్రజలు చికిత్స పొందే ముందు సంబంధిత వైద్యుడు తెలంగాణ వైద్య మండలి లేదా నేషనల్ మెడికల్ కమిషన్‌లో నమోదైన వైద్యుడేనా అని నిర్ధారించుకోవాలని, నకిలీ వైద్యుల సమాచారం ఉంటే 9154382727 నంబర్‌కు లేదా జిల్లా వైద్యాధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేసింది.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# చలో " జైలు బరో " ను జయప్రదం చేయండి



**ఏన్కూరు, ఆగస్టు 6, నేటి శుభోదయ :** ఈనెల 10న జరిగే జైలు భరో కార్యక్రమాన్ని కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఏర్పుల రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ..... నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్నా అనేక చట్టాలను రద్దు చేసిందని ధ్వజమెత్తారు. నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిందని దీంతో కార్మికులకు తీవ్రంగా నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని, వ్యవసాయ కార్మికులంతా పోరాడి సాధించుకున్నటువంటి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి బి జి రాంజీ పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది అని అన్నారు. ఈ దేశంలో నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకు నష్టం కలిగించే విధంగా అమలు చేయాలని చూస్తే దేశ వ్యాప్తంగా రైతులు తిరుగుబాటు చేసి నల్ల చట్టాలు అమలు కాకుండా చేసి నరేంద్ర మోడీ తల వంచుకొనేలా చేయడం జరిగిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈనెల 10న జైలు భరో కార్యక్రమాన్ని రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, భూక్య లక్ష్మానాయక్, నందూరి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఇటికాల లేనిన్, హమాలీ కార్మికులు సత్యనారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ లో చేరండి- ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుదాం




**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 6, నేటి శుభోదయ :** మంచాల మండలం ఉపాధ్యాయులతో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయా సంఘం లో చేరాలని రంగారెడ్డి జిల్లా టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాదికారి డాక్టర్ జగన్నాథ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ రోజు మంచాల మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించి ఉపాధ్యాయులతో మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకు పి.ఆర్. సి. ని ప్రకటించలేదని, ఆర్ డి. ఏ.లు పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు.మరియు ప్రభుత్వం వెంటనే పి. ఆర్సి.ని ప్రకటించి పెండింగ్లో ఉన్న డి.ఏ.లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానము అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.డాక్టర్ జగన్నాథ్ తో పాటుగా మంచాల మండలాధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి తుల్ రామ్, ఉపాధ్యక్షులు మండల యాదయ్య, జిల్లా నాయకులు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం ప్రాథమిక పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.30 లక్షలు మంజూరు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్







**ఖమ్మం, ఆగస్టు 6, నేటి శుభోదయ :** తిరుమలాయపాలెం మండలం గోపాల పురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శ ప్రాయమని ప్రశంసించారు.గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు.పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ పుట్టినరోజు వేడుకలు.




**ఇబ్రహీంపట్నం , ఆగస్టు 6 , నేటి శుభోదయ :** టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ పుట్టినరోజు వేడుకలు నాంపల్లి కేంద్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి.రంగారెడ్డి జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు ఊటు యశ్వంత్ కార్యదర్శి, శ్రీనివాసరావులు ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగుల పక్షాన నిరంతరం పోరాటం నిర్వహిస్తున్న మారం జగదీశ్వర్ నిండు నూరేళ్లు ఆయు ఐశ్వర్యాలతోటి ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు వాణి,గాయత్రి ,మోహన్,రజిత,సంగారెడ్డి,నాగేష్,శేఖర్ మోహన్ రావు,రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిస్తాం



**ఇ బ్రహీంప ట్నం, ఆగస్టు 6, నేటి శుభోదయ :** యాచారం మండలం పరిధిలోని తమ్మాలోని గూడా గ్రామంలో సీనియర్ నాయకులు ఎస్ జంగారెడ్డి ఏఐఏడబ్ల్యు యు మాజీ మండల అధ్యక్షులు కె,జంగయ్యతో కలిసి కరపత్ర ప్రచారం చేసి ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ,క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు10 న కలెక్టర్ వద్ద జరిగే జైల్ భరో కార్యక్రమం జయప్రదం చేయండి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి కార్మిక, రైతు, చట్టాలను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పి ప్రయత్నం చాలా వేగంగా చేస్తుంది ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న దేశ స్వతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతుంది ఎర్ర జండాతో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే విదంగా మార్పులు చేసింది 2 సార్లు ఫొటో విధానం వచ్చింది చట్టానికి వున్నా మహాత్మ గాంధీ పేరు తీసివేసి జి రామ్ జి 2026 చట్టం తెచ్చింది కరువులో కూలీలకు పని లేకుండా చేసి కూలీల నోట్లో మట్టి కొడుతుంది పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి బ్రిటిష్ కాలం నాటి కన్నా ముందు కార్మికులకు అండగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోర్డులు తెచ్చింది కార్మికులకు హక్కులు లేకుండా చేస్తుంది కార్మికులకు కనీస వేతన 26000 జీతం అమలు చెయడం లేదు.నూతన వ్యవసాయ చట్టాన్ని తీసుక వచ్చి కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పి తన భూములో తానే కూలి పనిచేసుకునే పరిస్తితి తెస్తుంది రైతుకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదు.చట్టాల రక్షణ కోసం ఆగస్టు10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో జి లింగం సత్తయ్య ,వెంకటయ్య ,రమాదేవి సత్తమ్మ,రజిని,పాపయ్య,పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సమస్యల పరిష్కారం పి ఆర్ టి యు తోనే సాధ్యం : పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు



**ఖమ్మం, ఆగస్టు 6, నేటి శుభోదయ :** ఖమ్మం అర్బన్ పరిధిలోని సి ఓ ఇ సోషల్ వెల్ఫేర్ కాలేజీ దానవాయి గూడెం, మైనారిటీ గురుకులం రాపర్తి నగర్, మైనారిటీ గురుకులం బొమ్మ కాలేజ్ లను ఖమ్మం అర్బన్ మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ గురువారం పర్యటించి వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల టైం టేబుల్ ని ఇటీవల ప్రభుత్వంతో చర్చించి శ్రీపాల్ రెడ్డి మార్పించారని, అదేవిధంగా భవిష్యత్తులో వారి యొక్క వేతనాలను 010 ద్వారా ఇప్పించుటకు పి ఆర్ టి యు కృషి చేస్తుందని, కేర్ టేకర్, నైట్ డ్యూటీ చేసిన వారికి విరామము, ఔట్సోర్సింగ్ సిబ్బందికి 12 నెలల వేతనం, ఉపాధ్యాయులకు బోధినేతర పనులకు దూరంగా ఉంచడం తదితర సమస్యలన్నీ కొద్ది కాలంలోనే పి ఆర్ టి యు సంఘం ద్వారా ప్రభుత్వంతో చర్చించి దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వై వి మాట్లాడుతూ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి విజయంలో తోడ్పాటు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ గురుకుల సమస్యలన్నీ ఉపాధ్యాయ ప్రతినిధి అయిన శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ గురుకులం బొమ్మ కాలేజీ ప్రిన్సిపాల్ సీతామహలక్షి , సి ఓ ఈ దానవాయిగూడెం ప్రిన్సిపాల్ విజయదుర్గ, మైనారిటీ గురుకులం రాపర్తి నగర్ వైస్ ప్రిన్సిపాల్ శ్వేత,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రత్నకుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాపారావు, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి దర్గయ్య, మండల నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కే యం డి సి లో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు



**ఖమ్మం, ఆగస్టు 6 , నేటి శుభోదయ :** ఖమ్మంలో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల యందు గురువారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ ప్రదాత తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్. కే.వీ. రమణారావు, ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ కు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. ఆంజనేయులు, బోటనీ విభాగాధిపతి డాక్టర్ ఎస్. గీత, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్. బి.గీత, ఆంగ్ల విభాగాధిపతి ఆర్ పాపారావు, మైక్రోబయాలజీ విభాగాధిపతి ఈ. గురవయ్య, ఐక్యుఎసి కోఆర్డినేటర్ అజయ్ కుమార్ చైతన్య, అధ్యాపకులు వంశీ ప్రియ, శ్రీకాంత్ బాబు,కమల్, నవీన్,లక్ష్మణ్ రావు అరుణ, శశికళ విద్యార్థులు పాల్గొన్నారు

## ఖమ్మం తెలంగాణ భవన్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 6 , నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ జయంతి వేడుక లను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసి, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో రగి లించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర, మండల పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, కనగాల వెంకటరావు, మాజీ లైబ్రరీ చైర్మన్ ఖమర్, సీనియర్ నాయకులు, ఉద్య మకారులు ఉప్పల వెంకట రమణ, బొమ్మెర రామ్మూర్తి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు షేక్ మక్బూల్, తోట రామారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ఆసిఫ్, బురాన్, బొడ్డు గ్లోరి, రాజేష్, నాయకులు తాజుద్దీన్, మాటేటి నాగేశ్వర రావు, బుర్రి వెంకటేశ్వర్లు, బిరెడ్డి నాగచంద్రారెడ్డి, ముత్యాల వెంకటప్పారావు, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, యలమద్ది రవి, బోజెడ్ల రాంమోహన్, షేక్ షకీనా, బాసిపొంగు వేంకటేశ్వర రావు, సద్దాం, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు



**బోనకల్, ఆగస్టు 6, నేటి శుభోదయ :** వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బోనకల్ మండల కేంద్రంలో మధిర డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కరపత్రాన్ని వివిధ ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతి రేకంగా చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ప్రస్తుతం దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్నా మని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, కార్మికులు, రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే "మా సమస్యలను పరిష్కరించండి లేదా మమ్మల్ని జైలులో పెట్టండి" అనే నినాదంతో ఆగస్టు 10న బోనకల్ మండల కేంద్రంలో నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బోనకల్ మండల అధ్యక్షుడు తెల్లాకుల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు ఉప్పర శ్రీను, గంగుల నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు గద్ద రామారావు, పంతంగి సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు నారపోగు జాన్ సైమన్, చెన్న లక్ష్మాద్రి, గడ్డికొప్పుల పుల్లయ్య, మహిళా సంఘం మధిర డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల రజని, బొబ్బిళ్లపాటి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ సంబరాలు
### -ఎంపీపీఎస్ యెల్గొండగూడ



**షాబాద్,ఆగస్టు 6, నేటి శుభోదయ :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ఎంపీపీఎస్ యెల్గొండగూడ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో బోనం, పోతరాజు, జానపద కళారూపాలను ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, తెలంగాణ సంస్కృతి, ఆచారాల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఆచార్య జయశంకర్, ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళులు



**మంథని, ఆగస్టు-06, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.యువజన కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సమాజం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల సేవలను స్మరించుక◌ు న్నారు.ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా చాటారని అన్నారు. విద్యావేత్తగా, పరిపాలకుడిగా, ఉద్యమకారుడిగా ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.జయశంకర్ గారు తన వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి తెలంగాణ ఉద్యమానికే అంకితం చేశారని, యువతలో తెలంగాణ భావజాలాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారని కొనియా డారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా, వివిధ విద్యాసం స్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించి విద్యారంగానికి సేవలందించారని గుర్తు చేశారు.ప్రజా యుద్ధనౌక గద్దర్ తన గళంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారని, పాటల ద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందించారని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్ర మంలో మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ఆర్టీఏ సభ్యుడు మంథని సురేష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా పవన్ కుమార్ రెడ్డి



**తలకొండపల్లి,ఆగస్టు 6, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం అత్యంత ఘనంగా జరిగింది.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఈవో స్నేహలత, ఇన్స్పెక్టర్ ప్రణీత్ హాజరై నూతన పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం పాలకమండలి సభ్యులందరూ ఏకగ్రీవంగా జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డిని ఆలయ చైర్మన్‌గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మి వెంకటే శ్వర స్వామి దేవాలయ చైర్మన్గా తనకు రెండోసారి అవకాశం కల్పించిన గ్రామస్తులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రతిక్షణం తన వంతు సహాయ సహ కారాలు అందిస్తానని పేర్కొన్నారు. గ్రామస్తులు కోరిన విధంగా దేవాలయంలోని పలు మరమ్మత్తుల సమస్యలను త్వరలోనే పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ప్రతి శనివారం ఆలయంలో జరిగే భజన కార్యక్రమాలకు, విచ్చేసే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న దాతలను ఆయన అభినందించారు.ప్రభుత్వం, గ్రామ పెద్దల సహ కారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్, మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాసచారి, గ్రామ పెద్దలు రామ్ రెడ్డి, కృష్ణ, హనుమాన్ దేవాలయం వెంకట్ రెడ్డి, చిన్నా హరిమోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎన్నం శ్రావణ్ కుమార్ రెడ్డి, పెంటయ్య, రంగారెడ్డి, అశోక్ రెడ్డి, లక్ష్మయ్య, తిక్కల కృష్ణ, వెంకటయ్య, రాములు, వార్డు సభ్యులు జంగిలి, సుధాకర్, రమేష్, ఆంజనేయులు, డైరెక్టర్ కాకి జయమ్మ, కటికల జంగయ్య, బాలరాజు, ప్రవీణ్ రెడ్డి, వెంకటయ్య, రమేష్‌లతో పాటు గ్రామ యువకులు శివ, వెంకటేష్, శ్రీకాంత్, రాము, జగదీష్ కుమార్, శివ గణేష్, వంశీ, కిరణ్, చందు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి





**నిజామాబాద్, ఆగస్టు 06, నేటి శుభోదయ :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు.ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి,ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఆచార్య జయ శంకర్ అందించిన సేవలను కొనియాడారు.తెలంగాణ భావజా లాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశం సించారు.1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు,యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు.ప్రత్యేక రాష్ట్ర సాధనే ఆశ,శ్వాసగా ఆరు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా అలుపెరుగని కృషి చేస్తూ ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.ఆయన సేవలను స్మరిం చుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహి స్తోందని,వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టారని అన్నారు.ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కాగా,అంతకుముందు కంటేశ్వర్ చౌరస్తాలో గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ,జయంతి వేడుకలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్ర మాల్లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,ట్రైనీ కలెక్టర్ సురేష్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,డీ ఆర్ఓ గీత,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంచార్జి అధికా రిణి రజిత,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి,ప్రజాకవి గద్దర్ వర్ధంతి వేడుకల నిర్వహణ



**నిజామాబాద్ , ఆగస్టు 6 , నేటి శుభోదయ :** తెలంగాణ సిద్ధాంత కర్త,ప్రముఖ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి,ప్రజాకవి గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని నందిపేటలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నందిపేట్ గ్రామ సర్పంచ్ ఎర్రం లింగం,జేఏసీ చైర్మన్ గంగాధర్ లు ప్రొఫెసర్ జయ శంకర్,గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన సేవలను స్మరించుకు న్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమకారులు,ప్రజాప్రతిని ధులు,యువకులు,గ్రామస్తులు పాల్గొని వారికి ఘనంగా నివాళుల ర్పించారు.

# 20 నెలల్లో 150 జీసీసీలు.. 1.5 లక్షల ఉద్యోగాలు





**మంథని/హైదరాబాద్, ఆగష్టు-06, నేటి శుభోదయ :** తెలంగాణలో గత 20 నెలల్లో 150 గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ఏర్పాటు కాగా, వాటి ద్వారా 1.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో జేఎల్ఎల్ సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతాలను గుర్తించే ప్రముఖ సంస్థ అయిన జేఎల్ఎల్ హైదరాబాద్‌ను జీసీసీ కేంద్రంగా ఎంచుకోవడం తెలంగాణ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. ఏఐ, ఆటోమేషన్ వంటి సాంకేతిక మార్పుల నేపథ్యంలోనూ జీసీసీల ప్రాధాన్యం మరింత పెరుగుతోందని చెప్పారు.తెలంగాణలో జీసీసీల విస్తరణకు మెరుగైన మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు కారణమని మంత్రి పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు.జీసీసీల్లో హైదరాబాద్‌కు కీలక స్థానం2024 నుంచి 2026 మధ్య దేశవ్యాప్తంగా జీసీసీ కార్యాలయ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతంగా ఉందని మంత్రి తెలిపారు. నగరంలోని మొత్తం కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42 శాతానికి చేరుకోవడం వాటి ప్రాధాన్యాన్ని తెలియజేస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, సెమీ కండక్టర్ వంటి అధునాతన రంగాల్లోనూ హైదరాబాద్ కీలక కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొన్నారు.జేఎల్ఎల్ కేంద్రంతో 1,600 మందికి ఉపాధిజేఎల్ఎల్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత వచ్చే రెండేళ్లలో సుమారు 1,600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఫైనాన్స్, మానవ వనరులు, ప్రాజెక్ట్ నిర్వహణ, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, టెక్నాలజీ సేవలను ఈ కేంద్రం అందించనుంది.ఈ కార్యక్రమంలో జేఎల్ఎల్ ఇండియా సీఈఓ రాధా ధిర్, హైదరాబాద్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పట్నాయక్, గ్లోబల్ సర్వీస్ సెంటర్ హెడ్ ధీరజ్ పోప్లీ, ఐటీ శాఖ సలహాదారు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శుభవార్త చెప్పిన మంత్రి తుమ్మల - రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ



**ఖమ్మం, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర రైతాంగానికి తీపి కబురు అందించారు. మొక్కజొన్న పంట కొనుగోళ్లకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన రూ.994 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ధాన్యం, పంటల కొనుగోలు విధానం వేగవంతంగా, పారదర్శకంగా సాగుతోందని, ఇది మొత్తం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు.అలాగే రాష్ట్రంలో ఎరువుల పంపిణీని మరింత పారదర్శకం చేసేందుకు రూపొందించిన 'తెలంగాణ ఎరువుల యాప్' విజయవంతం కావడంతో, దాని ప్రమాణాల ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం 'ఫెర్టిలైజర్ ఫీల్డ్ స్టాఫ్' (ఎఫ్ఎఫ్ఎస్) వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నూతన ఎరువుల పంపిణీ విధానాన్ని నేటి నుంచి మరో 10 జిల్లాలకు విస్తరిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు, అవగాహన అందించాలని ఆదేశించారు. తెలంగాణను ఆయిల్ పామ్ ఉత్పత్తిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.ఇదే సమావేశంలో చేనేత రంగానికి సరికొత్త సాంకేతికతను జోడించేలా నిర్వహించిన హ్యాండ్లూమ్ హ్యాకథాన్ లో విజేతగా నిలిచిన ప్రతిభావంతులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికుల నైపుణ్యానికి సాంకేతికత తోడైతే మార్కెటింగ్ రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. అన్నదాతల సంక్షేమం, వ్యవసాయ రంగం బలోపేతమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

# ముదిరాజ్ ఐక్యతే రాజకీయ, సామాజిక ప్రగతికి బాట

## -సంగారెడ్డిలో ఆగస్టు 9న బోనాల మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు



**సంగారెడ్డి, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
ముదిరాజ్ సమాజం ఐక్యంగా ఉంటే రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో కూడా విశిష్ట స్థానం సాధించగలదని ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు సిల్వర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని ముదిరాజ్ సంఘం భవనంలో ముదిరాజ్ పట్టణ సమావేశం నిర్వహించారు.లఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న నిర్వహించనున్న బోనాల మహోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉమ్మడి మెదక్ జిల్లాలో గణనీయమైన జనాభా కలిగిన ముదిరాజ్ సమాజం, సంఖ్యాబలం ఉన్నప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం, విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఇంకా ఆశించిన స్థాయికి చేరుకోలేదని ఆయన అభిప్రాయపడ్డారు. యువత చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు.సంగారెడ్డిలో గత 11 ఏళ్లుగా ముదిరాజ్ సమాజం ఐక్యంగా బోనాల ఉత్సవాలను నిర్వహించడంజరుగుతుందని పేర్కొన్నారు.ఈ సంప్రదాయం సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందన్నారు. బంధుత్వం, అనురాగం, సేవాభావం, పరస్పర సహకారంతో నిర్వహించే ఈ వేడుకలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అమ్మవారికి బోనాలు సమర్పించగా, యువకులు పోతరాజుల వేషధారణలో విన్యాసాలు చేస్తూ భక్తులను ఆకట్టుకోనున్నారు. ప్రత్యేక పూజలు, హారతులు, డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాలు, బోనాల ఊరేగింపులు, అన్నదాన కార్యక్రమాలతో సంగారెడ్డి పట్టణం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోతుందన్నారు. పట్టణంలో ముదిరాజ్ సంఘం ఇచ్చిన పిలుపు కేవలం బోనాల ఉత్సవాల నిర్వహణకే పరిమితం కాదు. సమాజంలో ఐక్యతను పెంపొందించి, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బలమైన ప్రాతినిధ్యం సాధించాలనే సామాజిక సందేశాన్ని కూడా ఈ సమావేశం ముందుకు తీసుకొచ్చింది. బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయినప్పటికీ, ముదిరాజ్ సమాజానికి అవి సామాజిక ఐక్యతను ప్రదర్శించే వేదికగా మారాయి.అయితే "ముదిరాజ్‌లు అన్ని రాజకీయ పార్టీలకు అతీతులు" అనే సందేశం సామాజిక ఐక్యతను సూచించినప్పటికీ, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ భాగస్వామ్యం కూడా సమాజ అభివృద్ధికి కీలకమే. అందువల్ల ఐక్యతను కాపాడుకుంటూనే విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సాధికారత, ప్రజాస్వామ్య భాగస్వామ్యంపై దృష్టి సారిస్తేనే సమాజం మరింత ముందుకు సాగగలదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో ఆగస్టు 9న జరగనున్న సంగారెడ్డి ముదిరాజ్ బోనాల ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలుగానే కాకుండా, సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలవనున్నాయి.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులుతెలుగు జనార్ధన్ పట్టణ అధ్యక్షులు పిట్టల రమేష్ ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ పి రాములు అసోసియేట్ అధ్యక్షులు ఎం తిరుమలరావు ఉపాధ్యక్షులు తలారి రామచందర్ ఉపాధ్యక్షులు పి సుగుణాకర్ ఉపాధ్యక్షులు బి మురళీధర్ సలహాదారు ఈ ఆంజనేయులు సంయుక్త కార్యదర్శి గట్టు మీది రామకృష్ణ ప్రచార కార్యదర్శి సి. బుస్త సాయికిరణ్ సంయుక్త కార్యదర్శి గవ్వల కేశవులు కార్యదర్శి నరసింహులు బి నర్సింలు గంజి గూడెం శ్రీనివాస్ సారా శ్రీనివాస్ మరియు ముదిరాజ్ బంధువులు పాల్గొనటం జరిగింది.

# ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన భవేష్ మిశ్రా





**రాజేంద్రనగర్, ఆగస్టు 06, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా భవేష్ మిశ్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న ఇంచార్జి కలెక్టర్ ను అదనపు కలెక్టర్ భుజంగ రావు,ట్రైనీ కలెక్టర్ సురేష్,డీఆర్ఓ గీత తదితరులు సాదరంగా స్వాగతం పలికారు.నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ను వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.అనంతరం అధికారులతో సమావేశమై వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ కుఆర్డిఓ నివాళులు..



**హనుమకొండ , ఆగస్టు 6,, నేటి శుభోదయ :** హనుమకొండ జిల్లా పరకాల ఆర్డీవో కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ కు ఆర్డిఓ డి ఎస్ వెంకన్న నివాళులర్పించారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఉద్యోగస్తులందరూ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు

# ఇంటర్వెన్షనల్ రేడియాలజీ




**నిజామాబాద్,ఆగస్ట్ 06, నేటి శుభోదయ :** ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వైద్య రంగంలో ఒక మైలురాయిలాంటిదని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్‌కు చెందిన ఇంటర్వెన్షనల్ & న్యూరో రేడియాలజిస్ట్ డాక్టర్ మనీషా జోషి నిజామాబాద్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.పెద్ద కోతలు,ఓపెన్ సర్జరీల అవసరం లేకుండా ఎక్స్-రేలు,ఆంజియోగ్రఫీ,సీటీ స్కాన్‌లు,అల్ట్రాసౌండ్,ఎమ్మారై వంటి అధునాతన ఇమేజింగ్ సాంకేతికతల సహాయంతో పిన్‌హోల్ (చిన్న రంధ్రం)ద్వారా సంక్లిష్టమైన రక్తనాళాల సమస్యలకు అత్యంత ఖచ్చితత్వంతో ఎలా చికిత్స చేయవచ్చో ఆమె వివరించారు.మెకానికల్ థ్రాంబెక్టమీ,ఆంజియోప్లాస్టీ,స్టెంటింగ్ వంటి ప్రక్రియలు మెదడులోని రక్తనాళాల అడ్డంకులను తొలగించి తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్‌లను సమర్థవంతంగా నయం చేస్తాయని,అలాగే అధునాతన కాయిలింగ్ విధానాల ద్వారా ప్రాణాంతకమైన అన్యూరిజమ్‌లను పునరుద్ధరించి మెదడులో రక్తస్రావాన్ని నివారించవచ్చని తెలిపారు.తీవ్రమైన గుండె,నరాల అత్యవసర సమస్యలతో పాటు,క్యాన్సర్ కణితులు,గర్భాశయ ఫైబ్రాయిడ్లు,ప్రోస్టేట్ గ్రంథి వాపు,థైరాయిడ్ సమస్యలకు కుట్లు లేని అధునాతన చికిత్సలను ఆధునిక IR అందిస్తోందని ఆమె పేర్కొన్నారు.1964జనవరి 16 న ఒక వృద్ధురాలి కాలు తొలగించకుండా కాపాడేందుకు ప్రపంచంలోనే తొలి ఆంజియోప్లాస్టీని నిర్వహించిన ప్రముఖ అమెరికన్ రేడియాలజిస్ట్ డాక్టర్ చార్లెస్ థియోడోర్ డాటర్‌ను ఈ రంగానికి పితామహుడిగా డాక్టర్ మనీషా జోషి గుర్తుచేసుకున్నారు.ప్రస్తుతం ఈ విభాగం ఎంతో విస్తరించిందని చెబుతూ....సాంప్రదాయ శస్త్రచికిత్సలకు ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న ఈ ఆధునిక,అతి తక్కువ కోతతో కూడిన చికిత్సల కోసం స్పెషలిస్ట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టులను సంప్రదించాలని ఆమె రోగులకు సూచించారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీరామ్ సురేష్ పాల్గొన్నారు..

# పశుసంపద రక్షణకు పశువర్ధక శాఖ ప్రత్యేక చర్యలు

## -వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని రైతులకు సూచన

**మిడ్జిల్, ఆగస్టు 6, నేటి శుభోదయ :** పశుసంపదను బ్లూ టంగ్ (నీలి నాలుక) వంటి ప్రాణాంతక వైరల్ వ్యాధుల నుంచి రక్షించేందుకు పశువర్ధక శాఖ ప్రత్యేక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించింది. మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామంలో పశువర్ధక శాఖ అధికారి శివరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని 850 గొర్రెలకు బ్లూ టంగ్ వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా అధికారి శివరాజ్ మాట్లాడుతూ, బ్లూ టంగ్ వ్యాధి సోకితే గొర్రెల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, ముందస్తు టీకాలే సమర్థవంతమైన రక్షణ మార్గమని తెలిపారు. ప్రతి పశు పోషకుడు ప్రభుత్వ టీకాల కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ పశుసంపదను కాపాడుకోవాలని సూచించారు.గొర్రెలలో జ్వరం, నోటి పుండ్లు, నాలుక వాపు, ఆహారం తీసుకోకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప పశువైద్యాధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు. అలాగే పశువుల కొట్టాలను పరిశుభ్రంగా ఉంచడం, దోమలు–ఈగల నివారణ చర్యలు చేపట్టడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని వివరించారు.గ్రామ సర్పంచ్ డోలు మంగమ్మ శ్రీనివాసులు మాట్లాడుతూ,



గ్రామంలోని ప్రతి పశుపోషకుడు టీకాలు వేయించుకుని పశు సంపదను సంరక్షించాలని కోరారు. ప్రభుత్వ పశువైద్య సేవలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ డోలు మంగమ్మ శ్రీనివాసులు, పశువర్ధక శాఖ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో ఇంటింటికి మొక్కలు పంపిణీ



**తలకొండపల్లి,ఆగస్ట్ 06, నేటి శుభోదయ :** హరితహారం కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల–శ్రీశైలం యాదవ్,ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మొక్కలను అందజేయాలని తెలియచేశారు... ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి,మొక్కలను సంరక్షించి గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవీందర్ వార్డు సభ్యులు:మధు యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ చెరువు జనరల్ సెక్రెటరీ చిల్కం శేఖర్ మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, గ్రామ పెద్దలు:బాల్ రెడ్డి,నారాయణరెడ్డి,నరసింహ గౌడ్, చిలికం పకీర,రంగయ్య,జంగయ్య,మరియు యువ నాయకులు:రొయ్యల రమేష్,తిక్కల మహేష్, శశికిరణ్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొని మొక్కల పంపిణీలో భాగస్వాములయ్యారు .

# గురుకుల పాఠశాలలో కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మిక తనిఖీ

**వికారాబాద్, 06 ఆగస్టు, నేటి శుభోదయ :** వికారాబాద్: జిల్లాలోని కొత్తగడి టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (TSWRS) బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలు, కళాశాలలపై అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టారు.తనిఖీ సందర్భంగా విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, పలువురు విద్యార్థులు టీసీలు (TCలు) ఎందుకు తీసుకున్నారనే విషయంపై ఆరా తీశారు. మధ్యలోనే చదువు మానేయడం లేదా ఇతర విద్యాసంస్థలకు వెళ్లే పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయో సమగ్ర నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రవేశాలు, హాజరు, డ్రాపౌట్‌లు, టీసీల జారీకి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, వసతి, భోజన సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.అనంతరం పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, ఆహార నాణ్యత, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు, హాస్టల్, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థినులతో మమేకమై వారి విద్యాభ్యాసం, ఆరోగ్యం, భోజన నాణ్యతపై ఆరా తీశారు. కిచెన్, స్టోర్‌రూమ్, మరుగుదొడ్లను కూడా తనిఖీ చేసి, ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు ప్రతి విద్యార్థినికి అందేలా అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దడంతో పాటు విద్యార్థినులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ రెండో





సంవత్సరం విద్యార్థినులకు లెక్కలు బోధించి, వారితో ప్రశ్నలకు సమాధానాలు చెప్పించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా వారితో ముచ్చటించారు.ఈ తనిఖీలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, కళాశాల ప్రిన్సిపాల్ సాయిలత, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మహత్యల నివారణ కోసం నిరంతరం కృషి చేస్తున్న సంస్థ" రోష్ని"



**సికింద్రాబాద్, 06 ఆగస్ట్, , నేటి శుభోదయ :** సమాజంలో పెరుగుతున్న ఆత్మహత్యలను నివారించేందుకు" రోష్ని" స్వచ్ఛంద సంస్థ నిరంతరం కృషి చేస్తోందని సీనియర్ వాలెంటిర్స్ రత్నా, స్వర్ణ లు చెప్పారు. మానసిక ఒత్తిడి,డిప్రెషన్ తో సతమతమవుతున్న వారికి హెల్ప్ లైన్ ద్వారా కౌన్సెలింగ్ అందిస్తోంది.శిక్షణ పొందిన సైకాలజిస్టులు,వాలంటీర్లు ఫోన్ ద్వారా బాధితులతో మాట్లాడి ధైర్యం నింపుతున్నారు.పాఠశాలలు, కళాశాలలు,కార్పొరేట్ సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు"నువ్వు ఒంటరివి కాదు" అనే నినాదంతో ఆత్మహత్య ఆలోచనలు వచ్చిన వారిని ఆత్మహత్యలు చేసుకోకుండా వారిని ఆదుకుంటోంది.ఇప్పటివరకు వేలాది మందికి ఉచితంగా కౌన్సెలింగ్ సేవలు అందించి,అనేక మంది ప్రాణాలను కాపాడినట్లు వారి గణాంకాలు చెబుతున్నాయి.సంస్థ సేవలు పూర్తిగా గోప్యంగా, ఉచితంగా ఉంటాయని వాలంటీర్లు స్పష్టం చేశారు.ఆత్మహత్యలపై ఉన్న సామాజిక సిగ్మాను తొలగించేందుకు అవగాహన ర్యాలీలు, సెమినార్లు నిర్వహిస్తోంది.బాధితుల కుటుంబాలకు కూడా పోస్ట్–వెన్షన్ సపోర్ట్ అందిస్తోంది.రోషిణి స్వచంద సంస్థ –ఆత్మహత్య చేసుకోవాలని అనుకుని... దానిని అవాయిడ్ చేసేంతగా ఆశాజ్యోతి★ గా నిలిచి సమాజానికి దిక్సూచిగా మారుతుంది.తమ హెల్ప్ లైన్ నెంబర్లను 8142020033,8142020044040-66202000,040-66202001 , సంప్రదించాలని చెప్పారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి : కాంగ్రెస్ ఖమ్మం జిల్లా బాస్ నూతి

**ఖమ్మం, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాను అని కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ తెలిపారు. ఆయన గురువారం "నేటి శుభోదయ" దినపత్రిక ప్రతినిధితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి దిశా నిర్దేశం చేస్తున్న సమర్థవంతమైన నాయకుడు నూతి సత్యనారాయణ గౌడ్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి జిల్లా అధ్యక్షుని స్థాయికి ఎదిగిన ఆయన రాజకీయ ప్రస్థానం ఎందరికో ఆదర్శనీయం. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, సామాన్యుల గుండెల్లో తనకంటూ ఒక చెరగని ముద్ర వేశారు. ఖమ్మం గడ్డపై కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్న ధీశాలి ఆయన. రాజకీయ సవాళ్లు ఎన్ని ఎదురైనా వెరవక, పార్టీ సిద్ధాంతాల పట్ల అపారమైన చిత్తశుద్ధిని, విధేయతను ప్రదర్శిస్తున్నారు. అందరినీ కలుపుకుపోయే ఆయన నాయకత్వ లక్షణాలు, పార్టీ శ్రేణుల్లో ఎప్పటికప్పుడు కొత్త ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపుతున్నాయి.తన పదవిని కేవలం ఒక హోదాగా కాకుండా, ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప బాధ్యతగా స్వీకరించిన నిస్వార్థ నాయకుడు.కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ఎన్నో సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటూ అభాగ్యులకు ఆపద్బాంధవుడిగా మారారు.యువతకు అద్భుతమైన మార్గదర్శిగా నిలుస్తూ, రాబోయే తరానికి ఉన్నతమైన రాజకీయ విలువలను పరిచయం చేస్తున్నారు.భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత పదవులను అధిరోహించి, నిరంతరం ప్రజాసేవలో ముందుంటూ వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం.




నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే అత్యంత ఆత్మీయ నాయకుడు నూతి సత్యనారాయణ గౌడ్. పల్లె పల్లెకూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలంగా చేరవేస్తూ, జిల్లాలో పార్టీ విజయాలకు పటిష్టమైన బాటలు వేస్తున్న వ్యూహకర్త ఆయన.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేస్తూ, వారి పక్షాన నిలబడే నిజమైన గొంతుకగా మారారు.నిజాయితీ, నిబద్ధతలే ఆయుధాలుగా, మచ్చలేని వ్యక్తిత్వంతో రాజకీయాల్లో తనకంటూ ఒక స్వచ్ఛమైన గుర్తింపును సొంతం చేసుకున్నారు.ఆయన అడుగుజాడల్లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మరింత పటిష్టమై, ఆయన ప్రజా ప్రస్థానం ఇలాగే అప్రతిహతంగా, విజయవంతంగా కొనసాగాలనీ కోరుకుందాం మరి.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈనెల 10న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**నిజామాబాద్, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు,వ్యవసాయ కూలీ,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బి.భూమయ్య,ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు లు మాట్లాడుతూ.... నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నదని ఆరోపించారు.కార్మిక,రైతు,వ్యవసాయ కూలీ రంగాలను నిర్వీర్యం చేస్తుందన్నారు.ఈ విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో ఈనెల 10న దేశవ్యాప్తంగా కార్మిక రైతు సంఘాలుగా జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కనీస వేతనాలు అమలు,పంటలకు కనీస మద్దతు ధరల చట్టం,విద్యుత్ సవరణ బిల్లును తేవాలన్నారు.అమెరికాతో స్వేచ్చా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపివేయాలని డిమాండ్ చేశారు.జైల్ భరో కార్యక్రమంలో భాగంగా ఈనెల 10న జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి కార్మికులు రైతులు,వ్యవసాయ కూలీలతో ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి,నిరసన చేపడతామన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రెస్ మీట్ లో వివిధ కార్మిక సంఘాల నాయకులు హన్మండ్లు,శివకుమార్,మల్లికార్జున్,కిరణ్,విటల్,గోవర్ధన్,భాను,నర్సయ్య,సాయిలు,అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కట్టుబడి ఉండాలి

**మంథని, ఆగష్టు-06, నేటి శుభోదయ :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయ శంకర్ 92వ జయంతి వేడుకలను గురువారం మంథని పట్టణం లోని బొక్కలవాగు బ్రిడ్జి వద్ద ఉన్న ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జయశంకర్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పుల గట్టయ్య, మంథని విజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవ పోరాటానికి ఆచార్య జయశం కర్ జీవితాంతం అంకితభావంతో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనను జీవిత లక్ష్యంగా మార్చుకుని, నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో జరిగిన అన్యాయాన్ని శాస్త్రీయ ఆధారాలతో దేశానికి చాటిచెప్పిన మహోన్నత మేధావి జయశంకర్ అని కొనియాడారు.తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచా రని, భావజాలానికి రాజకీయ రూపం కల్పించి తెలంగాణ రాష్ట్ర సాధనకు మార్గదర్శకుడిగా వ్యవహరించారని అన్నారు. ఆయన ఆశ యాలను భావితరాలకు చేరవేసి, సమాజ అభివృద్ధికి కృషి చేయడం ప్రతి తెలంగాణ వాది బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో వర్ధిల్లు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు కొండేలా మారుతి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, సీనియర్



ఉద్యమ నాయకులు రాముడుగు మారుతి, ముస్కుల ప్రభాకర్ రెడ్డి, మంథని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు ఆరోగ్యానికి తల్లిపాలే ఉత్తమ పోషణ

**మంథని రూరల్, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తోట పోచయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు అమూల్యమైన వరమని అన్నారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు రోగనిరో ధక శక్తి పెరుగుతుందని, ప్రతి తల్లి తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలనే అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ ఆరోగ్య, పోషకాహార సేవలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి టీచర్ చంద్రకళ మాట్లాడుతూ... తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని, ఆరు నెలల వరకు ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వాల్సిన అవసరం లేదని వివరించారు. అనంతరం ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన పౌష్టికాహారం అందించా లని సూచించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పరిశుభ్రత పాటిస్తూ పిల్లల ఎదుగుదలను ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో పర్యవే



క్షించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్ మదనక్క, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. అలాగే పోషకాహారం, తల్లి–శిశు ఆరోగ్య సంరక్షణ, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సర్పంచులదే : గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, ఆగస్ట్ 06, నేటి శుభోదయ :**
వికారాబాద్: జిల్లా అభివృద్ధి వేగవంతం కావాలంటే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి వాటిని ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత సర్పంచులదేనని తెలంగాణ శాసనసభాపతి, వికారా బాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు.మండల స్థాయి సమావేశాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారం, శాఖల వారీ సమస్యలు, అవసరమైన పనుల వివ రాలతో హాజరుకావాలని సూచించారు. ప్రజల సమస్యల పరి ష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలు ఫోన్ చేసినప్పుడు అధికారులు తప్పనిసరిగా స్పందించి అందుబాటులో ఉండాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్య, సంక్షేమ రంగాలకు భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, బస్సు రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేశామని, ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా రూ.కోటి నిధులు కేటాయించామని తెలిపారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ప్రాధాన్యంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు.కోట్‌పల్లి ప్రాజెక్టుకు రూ.90 కోట్ల నిధులు తీసుకువచ్చామని, ఫోర్‌లైన్ రహదారి



పనులకు వేగం వచ్చిందని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి మండలానికి బీటీ రహదారులు ఏర్పాటు చేయడం తన బాధ్యత అని చెప్పారు. వికారాబాద్ జిల్లాకు సాగు, తాగునీరు అందిం చేందుకు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీటిని తీసు కురావాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందిం చారని, జిల్లాకు సాగు, తాగునీరు అందించే బాధ్యతను తాను తీసుకుంటానని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సర్పంచులు, వార్డు సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేలా అధికారులు, ప్రజాప్రతిని ధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగా హన కల్పించాలని సూచించారు. మంచినీరు, విద్యుత్, పాత భవనాలు, ఆరోగ్య సమస్యలపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ ప్రజాస్వామ్యం బలోపేతానికి అన్ని శాఖల సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాల నియంత్రణకు తోడ్పడుతుందని అన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈఓ సుధీర్, ఎంపీడీవో వినయ్ కుమార్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో ఘనంగా గద్దర్, ఖాన్, జయశంకర్ ల జయంతి వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 06, నేటి శుభోదయ :** ప్రజా యుద్ధ నౌక గద్దర్, లౌకిక ప్రజా స్వామిక వాది జహీర్ అలీ ఖాన్ లా 3వ వర్ధంతి సభ ప్రో" జయశంకర్ సార్ జయంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద మహనీయుల కు నివాళి అర్పించి, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది.గద్దర్ జీవిత మంతా ప్రజల కోసమే బ్రతికిన గొప్పవెక్తి 50 ఏండ్లకు పైగా పోరాడిన వ్యక్తి,అనేక పాటలు రాసి పడిన గొప్ప కవి కళాకారుడు. ప్రత్యేక తెలంగాణ కోసం రక్తాన్ని చిందించిన మహనీయుడు .గద్దర్ మిత్రుడు లౌకిక ప్రజాస్వామిక వాది జహీర్ అలీ ఖాన్ సి పత్రిక సంపాదకులు జహీర్ అలీ ఖాన్ గద్దర్ అంత యాత్ర లో మరణించడం బాధాకరం.ప్రో జయశంకర్ సార్ మలిదశ ఉద్యమంలో భాగంగా తనవంతు పాత్రను పోషించడం జరిగింది.ఈ సభ కు దేవిరెడ్డి విజయ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి కాకి భాస్కర్,బిచ్చల తిరుమలరావు,చిర్ర రవి,విప్లవ కుమార్, పి.విజయ్ కుమార్, సిపిఎం నుండి ఎర్ర శ్రీనివాస్, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లకార్య దర్శి సివై పుల్లయ్య, దాసరి శ్రీనివాస్, టీ.వేణు,బాబూరావు, ఆవుల అశోక్,అబ్దుల్ రహ్మాన్,సంస్కృతిక కళాకారులు పాగి వెంకన్న, పమ్మీ రవి, జాన్, అజయ్, కుమారి, గురవయ్య,కృపానందం, రాము,వెంకటరత్నం, మిత్ర బృందం పాల్గొన్నారు.

## మాదిగ బోనాల ఉత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి,ఆగస్ట్ 06, నేటి శుభోదయ :** మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో శనివారం సంగారెడ్డి లో బోనాలుసంగారెడ్డి పట్టణం లో మొట్టమొదటిసారిగా మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో శనివారం బోనాల ఉత్సవం జరపనున్నారు. బోనాల ఉత్సవానికి సంబం ధించిన పోస్టర్ ను జగ్గారెడ్డి ఆవిష్కరించారు. మాదిగ బోనాల ఉత్సవా నికి శ్రీ అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ ని ఆహ్వానించామని ఆయన హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు.శనివారం ఐబి నుండి మొదలై హస్తబల్ ఎల్లమ్మ గుడి వరకు బోనాల ఊరేగింపు ఉంటుంద ని నిర్వాహకులు తెలిపారు. ఈ బోనాల ఉత్సవం లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్వకెట్లు, పోలీసులు, జర్నలిస్ట్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా శేరిపల్లి సర్పంచ్ పావని మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వర్గల్ , ఆగస్టు 6, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం శేరిపల్లి గ్రామ సర్పంచ్ యర్ర పావని మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మిత్రుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మిత్రుడు కావేరి యాదగిరి యర్ర మోహన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజును గుర్తుపె ట్టుకుని, ఇంతటి అభిమానంతో వేడుకలను నిర్వహించిన మిత్రులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మిత్రుల ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుక లలో గజ్వేల్ మండల ఫొటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబత్తులు నాగరాజు, కోశాధికారి కావేరి యాదగిరి, సీనియర్ ఫొటోగ్రాఫర్లు ఎల్లంరాజు, బండి కిరణ్ తదితరులు పాల్గొని మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు అందజేశారు.

# నర్సంపేటలో 28 కిలోల గంజాయి పట్టివేత, ఇద్దరు అరెస్ట్

**వరంగల్ , ఆగస్టు 6, నేటి శుభోదయ :** బొలెరో వాహనంలో అక్రమంగా రూ.14 లక్షల విలువగల 28 కేజీల ఎండు గంజాయిని ఒడిశా రాష్ట్రం నుండి భద్రచలం – మహబూబాబాద్ – నర్సంపేట మీదుగా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై అరుణ్ తన సిబ్బందితో నర్సంపేట పట్టణం బై పాస్ రోడ్ లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీసుల కళ్లుగప్పి రూటు మార్చి...గంజాయి తరలిస్తున్న కేటుగాళ్లను వరంగల్ జిల్లా నర్సంపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నర్సంపేట ఏసిపి పి.రవీందర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం... బొలెరో వాహనంలో అక్రమంగా రూ. 14 లక్షల విలువగల 28 కేజీల ఎండు గంజాయిని ఒడిశా రాష్ట్రం నుండి భద్రచలం – మహబూబాబాద్ – నర్సంపేట మీదుగా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు నర్సంపేట పట్టణం బై పాస్ రోడ్ లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈక్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన బొలెరో వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా వాహనంలో రహస్యంగా కింది భాగంలో డబ్బాలలో దాచిన సంచులలో భారీగా ఎండు గంజాయి ఉంది. ఇద్దరినీ పోలీసులు తహసిల్దార్ సమక్షంలో అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. బొలెరో వాహనాన్ని రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న



నర్సంపేట పోలీసు లు అందులో ఉన్న 28 కిలోల ఎండు గంజాయిని సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.14 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నర్సంపేట ఏసీపీ పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ జరిగింది. చాక చక్యంగా వ్యవహరించి పట్టుకున్న పోలీసులని ఎసిపి అభినందించారు.పారిపోయిన నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు.

# ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో

**ఇబ్రహీంపట్నం , 06 ఆగస్టు, నేటి శుభోదయ :**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం అనుబంధ కమ్యూనిటీ సైన్స్ కళాశాల విద్యార్థులు రావెప్ ఏడిఎస్ ఇన్‌చార్జ్ డా.సి.హె చ్ స్నేహలత అసిస్టెంట్ ప్రొఫెసర్ మవనరుల నిర్వహణ వినియోగదారుల శాస్త్ర విభా గం ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామంలో వర్షపు నీటి సంరక్షణపై అవగాహన నీటి నిల్వగుంతల ప్రద ర్శన గ్రామపంచాయతీ కార్యాలయంలో వర్షపు నీటినిల్వ గుంతల ప్రద ర్శన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమం ద్వారా వర్షపు నీటిని వృథాకాకుండా భద్రపరచ డం భూగర్భజలాల మట్టాన్ని పెంపొందించడం మరియు నీటి కొరతను తగ్గించడంలో నీటినిల్వ గుంతల ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించారు విద్యార్థులు వర్షపు నీటిని సక్రమంగా సేక రించి భూమిలోకి ఇంకే లా చేసే విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు అలాగే ప్రతిఇంటి వద్ద వ్యవసాయ పొలాల్లో ప్రభుత్వ కార్యాలయాల వద్ద నీటినిల్వ గుంతలను ఏర్పాటుచే యడం వల్లకలిగే ప్రయోజనాలను రైతులకు గ్రామప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటిశోభా కుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ కలిసి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతిగ్రామం లో వర్షపు నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా అమలు చేయడం ద్వారా భవిష్యత్తు తరా ల కు నీటి వనరులను కాపాడవచ్చని తెలిపారు రైతులుకూడా ఈకార్యక్రమాన్ని అభినందిస్తూ తమ పొలాల్లో వర్షపు నీటి సంరక్షణ పద్ధతులను అమలు చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ ఆరుట్ల గ్రామ మాజీ ఎంపిటిసి





కావలి శ్రీని వాస్ ముదిరాజ్ గ్రామపంచాయతీ వారుసభ్యుడు కొండిగారి శ్రావణ్ ఇందిరమ్మకమిటీ సభ్యుడు కోరే బాబు గ్రామస్తులు చిందం రఘుపతి రావుల బీరయ్య రావుల పర్వతాలు ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 20 నెలల్లో 150 జీసీసీలు 1.5 లక్షల ఉద్యోగాలు

## - జేఎల్ఎల్ జీసీసీ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :**
గత 20 నెలల కాలంలో తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన 150 గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) ద్వారా 1.5 లక్షల మందికి ఉపాధి లభించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో జేఎల్ఎల్ సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్‌ను గురువారం నాడు ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులకు అనువైన ప్రాంతాలను గుర్తించి సిఫారసు చేసే సంస్థగా జేఎల్ఎల్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అలాంటి సంస్థ హైదరాబాద్‌ను తన జీసీసీ కేంద్రంగా ఎంచుకోవడం తెలంగాణ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సంప్రదాయ ఐటీ కార్యకలాపాలు మార్పులకు లోనవుతున్న తరుణంలో, ఇన్నోవేషన్ ఆధారిత జీసీసీలు భవిష్యత్ ఉపాధికి ప్రధాన కేంద్రాలుగా అవతరిస్తున్నాయని చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ), ఆటోమేషన్ ప్రభావంతో సాంకేతిక రంగంలో మార్పులు వచ్చినా జీసీసీల ప్రాధాన్యం ఏమాత్రం తగలేదని స్పష్టం చేశారు.తెలంగాణలో జీసీసీల వేగవంతమైన విస్తరణకు అత్యుత్తమ మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు ప్రధాన కారణాలన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఔటర్ రింగ్ రోడ్ ఎంత కీలక పాత్ర పోషించిందో, ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టులు భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేస్తున్నాయని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ఏఐ, డీప్‌టెక్, అధునాతన సాంకేతిక రంగాలకు అవసరమైన మానవ వనరులను రాష్ట్రం సిద్ధం చేస్తోందన్నారు.హైదరాబాద్‌కు 16% జాతీయ వాటా2024 నుంచి 2026 మధ్య దేశ వ్యాప్తంగా జీసీసీల కార్యాలయ లీజింగ్‌లో హైదరాబాద్ వాటా 16 శాతంగా నమోదైందని మంత్రి తెలిపారు. అదే సమయంలో నగరంలో జరిగిన మొత్తం కార్యాలయ లీజింగ్‌లో జీసీసీల వాటా 42 శాతానికి చేరుకోవడం హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థలో వాటికి పెరుగుతున్న ప్రాధాన్యాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణ, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్ రంగా–లకు చెందిన జీసీసీల ఏర్పాటులోనూ హైదరాబాద్ తొలి ఎంపికగా నిలుస్తోందని పేర్కొన్నారు. దీంతో ఐటీ కేంద్రంగా మాత్రమే కాకుండా, అత్యాధునిక సాంకేతిక రంగాల్లోనూ ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు వేదికగా నగరం ఎదుగు



తోందన్నారు.1,600 మందికి ఉద్యోగాలుజేఎల్ఎల్ ఏర్పాటు చేసిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే వచ్చే రెండేళ్లలో సుమారు 1,600 మందికి ఉపాధి లభించనుంది. ఫైనాన్స్, మానవ వనరులు, ప్రాజెక్టు నిర్వహణ, లీజ్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్, టెక్నాలజీ ఆధారిత సేవలను ప్రపంచవ్యాప్తంగా జేఎల్ఎల్ కార్యకలాపాలకు ఈ కేంద్రం సేవలను అందిస్తుంది.కార్యక్రమంలో జేఎల్ఎల్ ఇండియా సీఈఓ రాధా ధిర్, హైదరాబాద్ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పట్నాయక్, గ్లోబల్ సర్వీస్ సెంటర్ హెడ్ ధీరజ్ పోప్లీ, ఐటీ శాఖ సలహాదారు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలు గద్దర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - టీజేఎస్ నేత సత్తూరి పుష్పనీలా గౌడ్






**నాగోల్, నేటి శుభోదయ :** తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమానికి భావజాల దిశా నిర్దేశం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి సందర్భంగా, అలాగే ప్రజా గాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా నాగోల్ లో తెలంగాణ మహిళా జన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్, గద్దర్, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే ప్రజా గాయకుడు గద్దర్ తన పాటలతో సామాజిక చైతన్యాన్ని రగిలించి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి కార్యకర్తలు కంబాలపల్లి శ్రీనివాస్ యాదవ్ డి లక్ష్మమ్మ జేబీ దీపారాణి, బి. రుక్మిణి మహిళా కార్యకర్త కే. ఉషారాణి పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం



**సరూర్ నగర్, నేటి శుభోదయ :** సామాజిక న్యాయ తెలంగాణ సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు.సరూర్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ సంకల్ప సభలో ఆమె మాట్లాడుతూ, ఈ సభ కొట్లాది మంది జీవితాల్లో మార్పుకు నాంది పలుకుతుందని అన్నారు.సామాజిక న్యాయం కోసం అన్ని వర్గాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును వచ్చే బడ్జెట్ సమావేశాల్లోగా ఆమోదించి రాష్ట్రపతికి పంపాలని కేంద్రాన్ని కోరుతూ, లేనిపక్షంలో వెయ్యి కార్లతో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. తాను బీసీల హక్కుల కోసం మాట్లాడితే అగ్రకులంలో పుట్టిన వ్యక్తిగా విమర్శలు వస్తున్నాయని పేర్కొన్న కవిత, "నా పుట్టుక నా చేతిలో లేదు.. కానీ ఎవరి కోసం పనిచేయాలో నిర్ణయించుకోవడం మాత్రం నా చేతిలోనే ఉంది. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం సాధించే లక్ష్యంతో నా జీవితాన్ని అంకితం చేస్తున్నాను" అని అన్నారు. దేశంలో ఇంకా కులవివక్ష పూర్తిగా తొలగిపోలేదని, ఆర్థిక అసమానతలతో పాటు సామాజిక అసమానతలను కూడా రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం అంటే అందరికీ సమాన అవకాశాలు కల్పించడమేనని,సమాజంలోని వెనుకబడిన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో తగిన ప్రాతినిధ్యం దక్కాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లింలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, వికలాంగులు సహా అన్ని వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఆదివాసీలకు అడవులపై సంపూర్ణ హక్కులు కల్పించాలని, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తామని పేర్కొన్న కవిత, ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించాలని కోరారు.అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సేవలకు గుర్తింపుగా భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. సభ ముగింపులో సామాజిక న్యాయానికి సంబంధించిన పలు తీర్మానాలను ఆమోదిస్తూ,రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయిలో సంకల్ప సభలు నిర్వహించి ఉద్యమాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు.

# సామాజిక తెలంగాణ టిఆర్ఎస్ అధినేత కవిత తోనే సాధ్యం - శేరిలింగంపల్లి ఇంచార్జీ వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్

**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత తోనే సామాజిక తెలంగాణ సాధ్యమని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం రోజు జరిగిన సామాజిక తెలంగాణ సంకల్ప సభకు శేరిలింగంపల్లి ఉంచార్జి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంనుండి 1000 మంది టిఆర్ఎస్ నాయకులు ర్యాలీ గా వెళ్లి సభను విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు అగ్రవర్ణాల పేదలకు నిజమైన సామాజిక తెలంగాణ సాధ్యపడాలంటే అది టిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను, మహిళలను, నిరుద్యోగ యువతను, రైతులను హక్కున చేర్చుకొని కల్వకుంట్ల కవిత కాపాడుకుంటుందని, తెలంగాణ రాష్ట్రం వచ్చాకా ఏం మార్పు వచ్చిందని, సకల జనులంతా ఏమి కోల్పోయారని, ఏం చేస్తే స్వరాష్ట్ర స్వచ్ఛమైన పాలనలో సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు వస్తాయని తెలిపేందుకే ఈ సభ అని తెలిపారు. ప్రజలు ఏం కోరుకుంటారో అవన్నీ కవిత చేసి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు అస్లాం, దయానంద్, కుమార్, విష్ణు, మురుగేసన్, ప్రవీణ్, సూర్యప్రకాష్, యాదగిరి, రాంభూపాల్ రెడ్డి,స్వామి గౌడ్, వలి, చందు, అసిఫ్, లక్ష్మి , మాధవి మరియు నాయకులు



1000 మంది వరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేసిన నాయకులుకు, కార్యకర్తలకు చంద్ర శేఖర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ నగర్ లో పోచమ్మ తల్లి ఆలయ 5వ వార్షిక మహోత్సవం..

**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవి అమ్మవారి 5వ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ పోచమ్మ దేవి అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, కనకమామిడి నరేందర్ గౌడ్, ధాత్రినాథ్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్తా, పాండు ముదిరాజ్, దేవ, హేమంత్ గౌడ్, బస్తీ అధ్యక్షులు కేశవ్, వంశీ, రత్నాచారి, అంబేద్కర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శోభన్, గోపాల్, యాదగిరి, సీతారాం, రాజు, నరేందర్, మహేష్ కుమార్,వినోద్ కుమార్, సాయినాథ్, జ్ఞానేశ్వర్, ఎర్ర మహేష్, బాబీ, సురేష్, శ్రవణ్, మాణిక్ రావు స్థానిక ప్రజలు ,భక్త మహాశయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# ఘనంగా అంబేద్కర్ నగర్ లో పోచమ్మ తల్లి ఆలయ 5వ వార్షిక మహోత్సవం..

**శేరిలింగంపల్లి , నేటి శుభోదయ :** హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవి అమ్మవారి 5వ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ పోచమ్మ దేవి అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, కనకమామిడి నరేందర్ గౌడ్, ధాత్రినాథ్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్తా, పాండు ముదిరాజ్, దేవ, హేమంత్ గౌడ్, బస్తీ అధ్యక్షులు కేశవ్, వంశీ, రత్నాచారి, అంబేద్కర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శోభన్, గోపాల్, యాదగిరి, సీతారాం, రాజు, నరేందర్, మహేష్ కుమార్,వినోద్ కుమార్, సాయినాథ్, జ్ఞానేశ్వర్, ఎర్ర మహేష్, బాబీ, సురేష్, శ్రవణ్, స్థానిక ప్రజలు ,భక్త మహాశయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వానలు కురియాలి - పంటలు పండాలి



**మహేశ్వరం, నేటి శుభోదయ :** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే పోచమ్మతల్లి, మహాంకాళి అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.ఇవాళ బాలాపూర్, మల్లాపూర్ గ్రామంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో కే ఎల్ ఆర్ సహా దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... ఈ వానకాలంలో వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని వేడుకున్నారు.రోగాల వ్యాప్తి లేకుండా ప్రజలంతా చల్లగా ఉండేలా మహాంకాళి అమ్మవారి దీవెనలు ఉండాలని లక్ష్మారెడ్డి కోరుకున్నారు.నాదర్ గుల్, బడంగ్ పేట, డివిజన్ల పర్యటన అనంతరం బాలాపూర్ డివిజన్ లో పర్యటించారు.

# బోనాల వేడుకలో పాల్గొన్న చిలుక మధుర ఉపేందర్ రెడ్డి



**మహేశ్వరం, నేటి శుభోదయ :** ఆర్కేపురం డివిజన్ పరిధిలోని హరిపురి కాలనీ మహిళా మండలి– వారి ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు సుకన్య, వాణి, పద్మజ, లక్ష్మి, అనిత, శోభ రాణి,పద్మావతి, ఉమా, సుజాత, శోభ, గార్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పరికరాలు వితరణ



**ఏన్కూర్`, నేటి శుభోదయ :** విద్యార్థులు కార్యకంగా మానసికంగా దృఢత్వాన్ని పెంచేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్ అన్నారు. ఏన్కూర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ కు చెందిన విద్యార్థులకు క్రీడా పరికరాలను విద్యార్థులకు వాలీబాల్, నెట్టు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ..... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని , క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఆరోగ్యవంతంగా ఉంటారని ఆయన అన్నారు. బీసీ హాస్టల్ చెందిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని హాస్టల్ కు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆరోగ్యవంతమైన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మేడ ధర్మారావు బీసీ హాస్టల్ ల కు ఫ్యాన్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,మేడ ధర్మారావు ,వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణ ప్రలహాదరావు, వీరన్న, పంతగానినరేష్, ఉర్దండు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620